


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 223 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : ఒంగోలు | శనివారం 18 ఏప్రిల్ 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE :223 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : ONGOLE | SAT 18 APRIL 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## యూరప్ పర్యటనకు జగన్‌కు గ్రీన్ సిగ్నల్

### 25 రోజుల విదేశీ యాత్రకు సీబీఐ కోర్టు అనుమతి

- యూకేతో పాటు యూరప్ దేశాల్లో పర్యటించనున్న జగన్
- కుటుంబంతో కలిసి 25 రోజుల పాటు విదేశీ పర్యటన
- పర్యటన వివరాలు, కాంటాక్ట్ నెంబర్లు సీబీఐకి ఇవ్వాలని కోర్టు ఆదేశం



పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. తన కుటుంబ సభ్యులతో కలిసి యూకేతో పాటు యూరప్‌లోని పలు దేశాలను సందర్శించేందుకు అనుమతి కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం సానుకూలంగా స్పందించింది. ఈ నెల 20వ తేదీ నుంచి మే 15వ తేదీ వరకు, అంటే మొత్తం 25 రోజుల పాటు విదేశాల్లో గడిపేందుకు

మిగతా 2లో



## మహిళా బిల్లుకు టీడీపీ సంపూర్ణ మద్దతు

### ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

- చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగడం అనేది కేవలం ఒక బిల్లు కాదన్న లావు
- కోట్లాది మంది మహిళల ఆకాంక్షలకు దక్కిన గౌరవమని వ్యాఖ్య
- డీలిమిటేషన్ వల్ల రాష్ట్రాల మధ్య ప్రాతినిధ్య నిష్పత్తిలో మార్పు ఉండబోదన్న లావు

పెన్ పవర్ డెస్క్:దేశాభివృద్ధిలో సగభాగంగా ఉన్న మహిళల చిరకాల స్వప్నం నెరవేరబోతోందని టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై

మిగతా 2లో

## మహిళా బిల్లును వ్యతిరేకించి ఏం సాధించారు?

- మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును వ్యతిరేకించిన పార్టీలపై జగన్ విమర్శలు
- ఈ పరిణామంతో మహిళలకు, దక్షిణ రాష్ట్రాలకు న్యాయం జరగలేదని వ్యాఖ్య
- 2026 జనాభా లెక్కలతో డీలిమిటేషన్ చేస్తే దక్షిణాదికి నష్టమని ఆందోళన
- కుటుంబ నియంత్రణ పాటించినందుకు శిక్ష అనుభవించాల్సి వస్తోందని పోస్ట్




పెన్ పవర్ డెస్క్:మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో వ్యతిరేకించిన పార్టీలు తాము ఏం సాధించాయో ఆత్మపరిశీలన చేసుకోవాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తెలిపారు. ఈ బిల్లు ఆమోదం పొందకపోవడం వల్ల మహిళలకు, దక్షిణ భారత రాష్ట్రాలకు ఏకకాలంలో అన్యాయం జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. లోక్‌సభలో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, 2026కు మూడింట రెండొంతుల మెజారిటీ లభించని నేపథ్యంలో జగన్ ఎక్స్ వేదికగా స్పందించారు. 2026 జనాభా లెక్కల ఆధారంగా డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) చేపడితే దక్షిణ రాష్ట్రాల పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా ఆత్మపరిశీలన చేసుకోవాలి. అసలు వాళ్లు ఏం సాధించారు? వాస్తవ పరిస్థితి చూస్తే, దక్షిణాది రాష్ట్రాల సంఖ్యాబలం (సీట్లు) తగ్గిపోతుంది, మరోవైపు మహిళా రిజర్వేషన్ బిల్లు కూడా వాయిదా పడింది. దీనివల్ల దక్షిణాదికి న్యాయం జరగలేదు, మహిళలకూ న్యాయం అందలేదు. ఒకవేళ 2026లో జనాభా లెక్కలు తీస్తే, దక్షిణాది పరిస్థితి మరింత దారుణంగా తయారవుతుంది. కుటుంబ నియంత్రణ విషయంలో ఎంతో క్రమశిక్షణతో వ్యవహరించినందుకు దక్షిణాది రాష్ట్రాలను మరింతగా శిక్షించినట్లు అవుతుంది. జనాభాను నియంత్రించిన పాపానికి మా ప్రాతినిధ్యాన్ని తగ్గించడం ఎంతవరకు సమంజసం? ఇది దక్షిణాదిపై చూపిస్తున్న వివక్ష కాదా? రాజకీయ పార్టీలు ఈ అన్యాయంపై ఎందుకు మౌనంగా ఉంటున్నాయో అర్థం కావడం లేదు" అని జగన్ ట్వీట్ చేశారు.

## మహిళా రిజర్వేషన్ పేరిట బీజేపీ మాయోపాయం పారలేదు:

- వీగిపోయింది డీలిమిటేషన్ బిల్లేనని, మహిళా బిల్లు కాదని వ్యాఖ్య
- విపక్షాలు మహిళా రిజర్వేషన్‌కు వ్యతిరేకం కాదని స్పష్టీకరణ
- 2023లో ఆమోదం పొందిన బిల్లును వెంటనే అమలు చేయాలని డిమాండ్
- 543 లోక్‌సభ స్థానాల్లో 33 శాతం కోటా వర్తింపజేయాలని సూచన

మిగతా 2లో







## క్షిపణి పరీక్షల కోసం ఒకేసారి 'నోటమ్' జారీ చేసిన భారత్, పాకిస్థాన్

- అరేబియా సముద్రంలో క్షిపణి ప్రయోగాలు చేపట్టనున్నట్లు వెల్లడి
- ఈ నెల 20 నుంచి 21 వరకు పాకిస్థాన్ నోటమ్ జారీ
- ఈ నెల 22 నుంచి 25 వరకు భారత్ నోటమ్ జారీ

మిగతా 2లో

## ఉప్పల్ మెట్రో రైలు స్టేషన్‌కు బాంబు బెదిరింపు

- మెట్రో స్టేషన్‌లో బాంబు పెట్టినట్లు ఫోన్ చేసిన గుర్తు తెలియని వ్యక్తి
- పోలీసులకు సమాచారం అందించిన మెట్రో సిబ్బంది
- తనిఖీలు నిర్వహించగా లభ్యం కాని అనుమానాస్పద వస్తువులు



మిగతా 2లో

## మీకు మహిళల ఉసురు తగులుతుంది

### విపక్షాలపై అమిత్ షా ఫైర్



- లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు తిరస్కరణ
- విపక్షాల వల్లే బిల్లు వీగిపోయిందని అమిత్ షా ఆరోపణ
- కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీలపై ఆగ్రహం
- ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 298, వ్యతిరేకంగా 230 ఓట్లు

పెన్ పవర్ డెస్క్:మహిళా రిజర్వేషన్ బిల్లు లోక్‌సభలో వీగిపోవడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా విపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భవిష్యత్ ఎన్నికల్లో మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదని, వారి ఉసురు మీకు తగులుతుందని హెచ్చరించారు. బిల్లును తిరస్కరించడం మహిళలను అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. బిల్లు వీగిపోయిన అనంతరం గెలిచామంటూ నినాదాలు చేయడం అత్యంత హేయమైన చర్య అని అమిత్ షా ఆగ్రహం

మిగతా 2లో

## మహిళా బిల్లుతో నవశకం..

### ఏపీలో మాత్రం 'రెడ్‌బుక్' రాజ్యమేలుతోంది: విడదల రజిని

- మహిళా శక్తితో భారత్‌ను ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టవచ్చన్న రజని
- మహిళల అభివృద్ధి కోసం సామాజిక సంస్కర్తలా ఆలోచించిన ఏకైక నాయకుడు జగన్ అని కితాబు
- కూటమి ప్రభుత్వంలో మహిళలపై దాడులు పెరిగిపోయాయని ఆరోపణ



పెన్ పవర్ డెస్క్:దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు కార్యరూపం దాల్చిన ఈరోజు దేశ చరిత్రలో ఒక గొప్ప రోజని వైసీపీ నేత, మాజీ మంత్రి విడదల రజని కొనియాడారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆమె, ఈ బిల్లుతో దేశ భవిష్యత్తు మారబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళా

మిగతా 2లో

## మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులకు బ్రేక్...

### లోక్ సభలో వీగిపోయిన రాజ్యాంగ సవరణ బిల్లు

- రాజ్యాంగ సవరణ బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు
- బిల్లుకు వ్యతిరేకంగా 230 ఓట్లు
- మూడింట రెండొంతుల మెజార్టీ రాకపోవడంతో వీగిపోయిన బిల్లు



పెన్ పవర్ డెస్క్: కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి లోక్‌సభలో ఊహించని, భారీ ఎదురుదెబ్బ తగిలింది. దేశవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ రేపిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు శుక్రవారం సభలో వీగిపోయింది. లోక్‌సభ స్థానాలను పెంచడంతో పాటు, చట్టసభల్లో మహిళలకు మూడింట ఒక వంతు రిజర్వేషన్లను 2029 నుంచి అమలు చేయాలని ప్రతిపాదించిన

మిగతా 2లో



## రాజ్యాంగంపై దాడిని అడ్డుకున్నాం

### కీలక బిల్లు ఓటమిపై రాహుల్ గాంధీ

- లోక్‌సభలో ప్రభుత్వానికి ఎదురుదెబ్బ.. మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు వీగిపోయింది
- బిల్లుకు అనుకూలంగా 298, వ్యతిరేకంగా 230 ఓట్లు.. మెజారిటీకి 60 ఓట్ల దూరంలో ఓటమి
- మహిళల పేరుతో రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రను అడ్డుకున్నామన్న రాహుల్ గాంధీ
- డెలిమిటేషన్‌తో రిజర్వేషన్లను ముడిపెట్టడాన్ని 'ఇండియా' కూటమి తీవ్రంగా వ్యతిరేకించింది

పెన్ పవర్ డెస్క్:కేంద్ర ప్రభుత్వానికి లోక్‌సభలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మహిళా రిజర్వేషన్ల చట్టానికి సవరణలు ప్రతిపాదిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026 వీగిపోయింది. శుక్రవారం సభలో జరిగిన ఓటింగ్‌లో బిల్లుకు మూడింట రెండొంతుల మెజారిటీ లభించకపోవడంతో ఓటమి పాలైంది. విపక్ష 'ఇండియా' కూటమి సభ్యులు ఐక్యంగా


మిగతా 2లో

## ప్రపంచ దేశాలకు ఇరాన్ శుభవార్త...

### హర్మూజ్ ను పూర్తిగా తెరిచామంటూ ప్రకటన

- హర్మూజ్ జలసంధిని వాణిజ్య నౌకల కోసం తెరిచినట్లు ప్రకటించిన ఇరాన్
- లెబనాన్‌లో కాల్పుల విరమణ కొనసాగినంత కాలం ఈ నిర్ణయం అమలు
- నిర్ణీత మార్గంలోనే నౌకలు ప్రయాణించాలని స్పష్టం చేసిన ఇరాన్
- ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీ అధికారిక ప్రకటన

మిగతా 2లో



## చెవిరెడ్డి కుటుంబం అవినీతి, అక్రమాలపై పూర్తి వివరాలు బయటపెడతా

- చెవిరెడ్డి కుటుంబ అవినీతికి సంబంధించిన ఆధారాలు తన వద్ద ఉన్నాయన్న పులివర్తి నాని
- వారం రోజుల్లో సినిమా చూపిస్తా అంటూ వార్నింగ్
- చెవిరెడ్డి కొడుకు మోహిత్ రెడ్డివి పిల్ల చేష్టలని ఎద్దేవా
- జగన్‌ను కూడా మోసం చేసిన చరిత్ర ఆ కుటుంబానిదని విమర్శ

మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# డీలిమిటేషన్‌తో దేశ ఐక్యతకు భంగం!

కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీజేపీ అనుసరిస్తున్న పలు విధానాల వలన దేశ ఉత్తర దక్షిణ రాష్ట్రాల మధ్య దూరం రోజురోజుకూ పెరిగిపోతున్నది. ప్రధానంగా వస్తువులపై పన్ను సేకరణ మొత్తాలను ఒకే గొడుగుకిందికి తీసుకొచ్చిన జీఎస్టీ విధానం 101 రాజ్యాంగ సవరణ ద్వారా 2016 సంవత్సరం నుండి అమలులోకి వచ్చినది. ఇప్పటికే ఈ పన్ను సేకరణ మొత్తాలను వివిధ రాష్ట్రాలకు చేస్తున్న పంపిణీలో వ్యత్యాసాలు ఉన్నాయి.. దీంతో దక్షిణాది రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రమైన అసంతృప్తికి గురి అవుతున్నాయి. మరోవైపు నియోజకవర్గాల డీలిమిటేషన్ పునర్విభజనను 2011 జనాభా ప్రాతిపదికగా చేయడంతో పుండు మీద కారం చల్లినట్టు దేశ ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య అగాథం ఏర్పడ డానికి కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించినట్టు అయింది. రాజ్యాంగంలోని 82 (170) ఆర్టికల్ చట్టం ద్వారా దేశంలో నియోజకవర్గాల డీలిమిటేషన్ ప్రక్రియ మొదటిసారి 1951 జనాభా గణాంకాల ఆధారంగా చేపట్టారు.. 1952లో 489 లోకసభ స్థానాలను ప్రకటించారు. రెండోసారి 1963లో 489 నుండి 522కు పెంచుతూ విభజన జరిగింది. ఇక మూడవ పర్యాయం 1973లో 522 నుండి 545 పార్లమెంటు సభ్యుల స్థానాలుగా పెరిగాయి. అధిక జనాభా కలిగిన రాష్ట్రాలు అధిక ప్రయోజనం పొందనున్నాయని, అలా పొందకుండా నిరోధించడానికి చట్ట సవరణ ద్వారా డీలిమి టేషన్ ప్రక్రియను నిలిపివేశారు.. తిరిగి 1986 ఆర్టికల్ 84 సవరణ ద్వారా నియోజకవర్గాల డీలిమిటేషన్ పునర్విభజన ప్రక్రియను 2026 వరకు వాయిదా వేశారు. కాబట్టి ఈ సంవత్సరం జనాభాను అనుసరించి నియోజకవర్గాల డీలి మిటేషన్ జరగబోతున్నది. ఈ నేపథ్యంలో దేశ ఉత్తర దక్షిణ రాష్ట్రాల మధ్య జనాభా ఉత్పత్తి వృద్ధి రేటులో గణనీయంగా హెచ్చు తగ్గులు చోటు చేసుకున్నాయి. ఈ కారణంగా ఏ క్షణంలోనైనా అసంతృప్తి భగ్గున మండడానికి సిద్ధంగా వుంది. 2026లో వివిధ రాష్ట్రాల జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితే అగ్నికి ఆజ్యం పోసినట్టు అవుతుంది. ఈ వెలుగులో ప్రధాన కార్యకారణాలను పరిశీలించాల్సి ఉంది. అందులో ప్రధానమైనది రాష్ట్రాల మధ్య ఎఈఖీ (ఎనీబిజీశ్రీ టవతీబితిశ్రీతిబిఎ ఖీజీబివ) సంతాన ఉత్పత్తి వృద్ధి నిష్పత్తి క్రమాన్ని అవగతం చేసుకోవాలి.

అక్షరాస్యత ఉన్నత చదువులు, కుటుంబ సంక్షేమం అభివృద్ధి తద్వారా సమాజ వృద్ధి పెంపొందడం వలన దక్ష ణాదిలో జనాభా తగ్గిపోయినది. ప్రజలు వస్తు సేవలను వినియోగించుకోవడం ద్వారా అధిక వస్తు సేవల పన్నులు చెల్లిస్తున్నారు. ఇదే కాలంలో అటు ఉత్తర భారత రాష్ట్రాలలో నిర క్షరాస్యత, వెనుకబాటు మూలంగా అధిక జనాభా ఉంది. జనాభా నిష్పత్తి ఆధారంగా జీఎస్టీ సంపద పంపిణీలో అధిక నిధులను దేశ ఉత్తర రాష్ట్రాలు పొందుతున్నవి. జనాభా తక్కువ ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు తక్కువ నిధుల పంపిణీ జరుగుతుంది. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం నిధుల పంపిణీలోనూ, నియోజకవర్గాల పునర్విభజనలోనూ వివక్ష కొనసాగడం తద్వారా రానున్న కాలంలో దక్షిణాది రాష్ట్రాలకు శాపంగా పరిణమించనున్నది. దక్షిణాదికి చెందిన ఆయా రాష్ట్రాలలోని అధికార, విపక్ష పార్టీలన్నీ తాత్కాలిక ప్రయోజనాలను పక్కనపెట్టి ఏకం కావలసిన తరుణం ఆసన్నమైనది. ఉత్తర భారతంలో విస్తరించిన బీజేపీ, దక్షిణాదిలో ఎలాగైనే సరే.. జండా ఎగరవేయాలని తహతహలాడుతున్నది. అందులో భాగంగానే ఎన్నికల సంఘం ద్వారా రాష్ట్రాలలో "సర్" అమలు పరుస్తున్నది. దీని ద్వారా ఎన్నికల సంఘం దేశంలో ముందు ఎప్పుడూ లేనంత తీవ్ర విమర్శలను వివిధ రాజకీయ పార్టీల నుంచి ఎదుర్కొంటున్నది. ప్రస్తుత రాజకీయ వాతావరణంలో దక్షిణాది రాష్ట్ర ప్రభుత్వాల పిల్లి మెడలో గంట ఎవరు కడతారో..? ఎదిరి చూడవలసి ఉన్నది. ఇప్పటికే ఆయా రాష్ట్రాల లోకసభ స్థానాలు మొత్తం 850 వరకు పెరగనున్నాయని తెలుస్తున్నది. అంటే రాష్ట్రాలలో గణనీయంగా లోకసభ స్థానాలు పెరగనున్నాయి. దక్షిణాది రాష్ట్రాలలో కొద్దో గొప్పో పెరుగనున్నాయి.. ఈ పరిస్థితులను రాజకీయ పార్టీలు రానున్న ఎన్నికలలో తమ ప్రధాన అస్త్రంగా ఉపయోగించుకోవడానికి, ఇప్పటినుండే కారాలు, మిరియాలు నూరుతున్నాయి. ఒకవైపు 2011 జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన లోకసభ సమా వేశాలలో ప్రవేశ పెట్టే బిల్లును లోకసభ సభ్యులకు చేర వేశారు. మరోవైపు 2026 జనాభా ఆధారంగా 33 శాతం మహిళా రిజర్వేషన్లు కల్పిస్తామని సదరు బిల్లులో చేర్చారు. రానున్న కాలంలో దేశంలో ఉత్తర దక్షిణాది రాష్ట్రాల మధ్య దూరం పెరగడమే కాకుండా, దేశ ఐక్యతకు ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉన్నది.

# మహిళా రిజర్వేషన్ పేరిట బీజేపీ మాయోపాయం పారలేదు

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. మహిళా రిజర్వేషన్ల పేరుతో బీజేపీ కుతంత్రాలకు పాల్పడిందని, అయితే వారి మాయోపాయం ఫలించలేదని ఆమె వ్యాఖ్యానించారు. ఇది ఎన్డీఏ అధర్మంపై ఇండియా కూటమి సాధించిన ధర్మయుద్ధ విజయమని, ప్రజాస్వామ్యం నిలబడిందని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా షర్మిల స్పందిస్తూ... "విఫలమైంది అతి గతి లేని డీలిమిటేషన్ బిల్లే తప్ప, మహిళా రిజర్వేషన్ బిల్లు కాదు. మహిళా బిల్లుకు 2023లోనే ఆమోదం లభించింది. విపక్షాలు ఎన్నడూ మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదు. రాజ్యాంగాన్ని మార్చే కుట్రను మాత్రమే ప్రతిపక్షాలు తిప్పికొట్టాయి" అని స్పష్టం చేశారు.

మహిళల పేరుతో నీచ రాజకీయాలు చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి, బీజేపీకి ఇది చెంపపెట్టు లాంటిదని ఆమె ఘాటుగా విమర్శించారు. సాధికారత పేరుతో సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీయాలనే బీజేపీ కుయుక్తులు చెల్లలేదని అన్నారు. ఇది భారతదేశ ప్రజల విజయమని, బీజేపీ రాజకీయ దురుద్దేశానికి ఇది చరమ గీతమని అభివర్ణించారు. ప్రతిపక్షాలపై బురదజల్లడం మాని, మహిళలపై చిత్తశుద్ధి ఉంటే 2023లో ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. దేశంలోని 543 లోక్‌సభ స్థానాల్లో వెంటనే 33 శాతం రిజర్వేషన్లు కల్పించి, తమ నిజాయతీని నిరూపించుకోవాలని బీజేపీకి సవాల్ విసిరారు.

# ప్రపంచ దేశాలకు ఇరాన్ శుభవార్త...

## హర్మ్యూజ్ ను పూర్తిగా తెరిచామంటూ ప్రకటన

ఇటీవల కాలంలో చమురు, ఎల్పీజీ సంక్షోభంలో అల్లాడిపోతున్న ప్రపంచ దేశాలకు ఇరాన్ తియ్యని కబురు వినిపించింది. అంతర్జాతీయ వాణిజ్యానికి కీలకమైన హోర్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. హర్మ్యూజ్ ను పూర్తిగా తెరిచినట్టు వెల్లడించింది. లెబనాన్‌లో అమలవుతున్న కాల్పుల విరమణ కొనసాగినంత కాలం, ఈ జలసంధి గుండా అన్ని రకాల వాణిజ్య నౌకల రాకపోకలకు అనుమతి ఇస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ విషయాన్ని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీ శుక్రవారం అధికారికంగా వెల్లడించారు."లెబనాన్‌లో కాల్పుల విరమణ ఒప్పందానికి అనుగుణంగా, ఇరాన్ ఇస్లామిక్ రిపబ్లిక్ పోర్ట్స్ అండ్ మారిటైమ్ ఆర్గనైజేషన్ ఇప్పటికే ప్రకటించిన సమన్వయ మార్గంలో, మిగిలిన కాల్పుల విరమణ కాలానికి హర్మ్యూజ్ జలసంధి గుండా అన్ని వాణిజ్య నౌకల ప్రయాణానికి మార్గం పూర్తిగా తెరిచి ఉంటుంది" అని మంత్రి తన ప్రకటనలో పేర్కొన్నారు. అంతర్జాతీయ చమురు వాణిజ్యంలో హర్మ్యూజ్ జలసంధి అత్యంత

వ్యూహాత్మకమైనది. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ తాజా నిర్ణయం వాణిజ్య వర్గాలకు ఊరటనిస్తోంది. అయితే, నౌకలు తమ దేశ మారిటైమ్ సంస్థ నిర్దేశించిన మార్గంలోనే ప్రయాణించాలనే షరతును ఇరాన్ విధించింది. లెబనాన్‌లో శాంతియుత వాతావరణం కొనసాగేలా చూసే చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# మహిళా బిల్లుకు టీడీపీ సంపూర్ణ మద్దతు

- మొదటి పేజి తరువాయి

జరిగిన చర్చలో ఆయన పాల్గొని, తమ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగడం అనేది కేవలం ఒక చట్టం మాత్రమే కాదని, అది కోట్లాది మంది మహిళల ఆకాంక్షలకు దక్కిన గౌరవమని ఆయన అభివర్ణించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో ఈ చారిత్రాత్మక బిల్లు అమలు కాబోతుండటం అభినందనీయమన్నారు.డీలిమిటేషన్ అంశంపై కూడా టీడీపీ తన స్పష్టమైన వైఖరిని చాటింది. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న ఆందోళనలపై ఆయన క్లారిటీ ఇచ్చారు. లోక్‌సభ స్థానాల సంఖ్య పెరిగినప్పటికీ, రాష్ట్రాల మధ్య ప్రాతినిధ్య నిష్పత్తిలో మార్పు ఉండబోదని, దీనిపై ఇప్పటికే కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టత ఇచ్చారని గుర్తు చేశారు. మహిళా రిజర్వేషన్ల అమలుకు డీలిమిటేషన్ ఒక కీలక అడుగని, దీనివల్ల మహిళలతో పాటు యువతకు కూడా రాజకీయాల్లో కొత్త అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళా సాధికారత కోసం ఎన్నో ఏళ్లుగా సాగుతున్న పోరాటాలకు ఈ బిల్లుతో ఒక తార్కిక ముగింపు లభిస్తుందని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

# మహిళా బిల్లుతో నవశకం..

- మొదటి పేజి తరువాయి

శక్తితో భారత్‌ను ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టవచ్చని, ఇప్పటికే వైసీపీ ఈ బిల్లుకు తన సంపూర్ణ మద్దతు ప్రకటించిందని గుర్తుచేశారు. మహిళల అభివృద్ధి కోసం సామాజిక సంస్కర్తలా ఆలోచించిన ఏకైక నాయకుడు జగన్ అని, ఆయన హయాంలో అమలైన 90 శాతం పథకాలు మహిళా సాధికారత కోసమే రూపొందించబడ్డాయని ఆమె పేర్కొన్నారు.అయితే, ఇదే సమయంలో ఏపీలోని కూటమి ప్రభుత్వంపై విడదల రజని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దిగజారిపోయిందని, మహిళలపై అత్యాచారాలు, దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. "జగనన్న హయాంలో దిశ యాప్, మహిళా పోలీస్ స్టేషన్లు, జీరో ఎఫ్ఐఆర్ వంటి వినూత్న కార్యక్రమాలతో మహిళలకు భద్రత కల్పిస్తే... నేడు చంద్రబాబు హయాంలో కేవలం 'రెడ్‌బుక్' పాలన మాత్రమే సాగుతోంది" అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో 30 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారంటూ ఆరోపణలు చేసిన పవన్ కల్యాణ్, చంద్రబాబులు.. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక వారిని వెనక్కి తెచ్చారా? అని నిలదీశారు.

మహిళల పట్ల అఘాయిత్యాలకు పాల్పడుతున్న కూటమి ఎమ్మెల్యేలు, నేతలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రజని ప్రశ్నించారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు వస్తున్న తరుణంలో, క్షేత్రస్థాయిలో వారి రక్షణను గాలికి వదిలేయడం శోచనీయమన్నారు.

# రాజ్యాంగంపై దాడిని అడ్డుకున్నాం

- మొదటి పేజి తరువాయి

బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది.ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు రాగా, వ్యతిరేకంగా 230 ఓట్లు పోలయ్యాయి. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే సభలో ఉన్న సభ్యులలో మూడింట రెండొంతుల మంది, అంటే 358 మంది సభ్యుల మద్దతు అవసరం. కానీ, ప్రభుత్వానికి 60 ఓట్లు తక్కువయ్యాయి. మహిళా రిజర్వేషన్ల అమలును భవిష్యత్తులో చేపట్టే డెలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) ప్రక్రియతో ముడిపెట్టడాన్ని విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి.ఈ ఓటమిపై లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ స్పందిస్తూ, ఇది రాజ్యాంగం సాధించిన విజయమని అభివర్ణించారు. "సవరణ బిల్లు పడిపోయింది. మహిళల పేరుతో రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడానికి వారు రాజ్యాంగ విరుద్ధమైన ఉపాయాన్ని ఉపయోగించారు. భారతదేశం అది గమనించింది. 'ఇండియా' కూటమి దానిని ఆపింది. రాజ్యాంగానికి జై" అని ఆయన పేర్కొన్నారు. ఇది మహిళలకు సంబంధించిన బిల్లు కాదని, డీలిమిటేషన్ పేరుతో దక్షిణ, ఈశాన్య రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గించే కుట్ర అని ఆయన ఆరోపించారు.మరోవైపు, ఓటర్లు, ఎంపీల మధ్య నిష్పత్తిలో ఉన్న అసమతుల్యతను సరిదిద్దడానికే డీలిమిటేషన్ అవసరమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వాదించారు. సవరణ బిల్లు ఓటమితో, దీనికి సంబంధించిన మరో రెండు బిల్లులను కూడా ముందుకు తీసుకెళ్లబోమని ప్రభుత్వం ప్రకటించింది.

## క్షిపణి పరీక్షల కోసం ఒకేసారి 'నోటమ్' జారీ చేసిన భారత్, పాకిస్థాన్

అరేబియా సముద్రంలో క్షిపణి విన్యాసాలు నిర్వహిస్తున్నట్లు భారత, పాకిస్థాన్ దేశాలు ఒకేసారి నోటమ్ (నోటీసెస్ టు ఎయిర్‌మెన్) జారీ చేశాయి. క్షిపణి ప్రయోగాలు చేపట్టనున్నట్లు ఇరుదేశాలు తెలిపాయి. సముద్రంపై సైనిక విన్యాసాల సమయంలో నిర్దేశించిన జోన్‌లకు పౌర విమానాలు, నౌకలు దూరంగా ఉండాలని ఆయా దేశాలు నోటమ్, మారిటైమ్ అడ్వైజరీ వంటివి జారీ చేయడం సహజమే. అయితే ఇప్పుడు రెండు దేశాలు ఒకేసారి నోటమ్ జారీ చేయడం ఆసక్తికరంగా మారింది.ఏప్రిల్ 20 తెల్లవారుజామున 3 గంటల నుంచి ఏప్రిల్ 21 మధ్యాహ్నం 3 గంటల వరకు పౌర విమానాలు, నౌకలు దూరంగా ఉండాలని పాకిస్థాన్ నోటమ్ జారీ చేసింది. 200 కిలోమీటర్ల మేర క్షిపణి విన్యాసాల జోన్‌గా పాకిస్థాన్ ప్రకటించింది.అలాగే భారత్ కూడా ఏప్రిల్ 22వ తేదీ ఉదయం 9.30 గంటల నుంచి

ఏప్రిల్ 25న రాత్రి 9.30 గంటల వరకు సుదీర్ఘ విన్యాసాలకు హెచ్చరికలు జారీ చేసింది. భారత్ 400 కిలోమీటర్ల మేర క్షిపణుల విన్యాసం కోసం జోన్‌గా ప్రకటిం చింది. ఆపరేషన్ సిందూర్ జరిగిన సంవత్సరం తర్వాత ఇరుదే శాలు ఆయుధ పరీక్షలపై ప్రకటన చేయడం గమనార్హం.

# మీకు మహిళల ఉసురు తగులుతుంది

- మొదటి పేజి తరువాయి

వ్యక్తం చేశారు.లోక్‌సభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో ఇది తిరస్కరణకు గురైంది. మొత్తం 528 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనగా, బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు పోలయ్యాయి. అయితే, రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే సభలో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం కావడంతో ఇది వీగిపోయింది. ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఓటింగ్ సమయంలో సభలోనే ఉన్నారు.ఈ పరిణామంపై అమిత్ షా ఎక్స్ వేదికగా స్పందించారు. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీలు మహిళా వ్యతిరేక వైఖరితో బిల్లును అడ్డుకున్నాయని ఆరోపించారు. డీలిమిటేషన్ విషయంలో ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీనివల్ల దక్షిణ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదని ఆయన స్పష్టం చేశారు.

# చెవిరెడ్డి కుటుంబం అవినీతి, అక్రమాలపై పూర్తి వివరాలు బయటపెడతా

తిరుపతి వేదికగా సాగుతున్న రాజకీయ పోరు ఇప్పుడు సరికొత్త మలుపు తిరిగింది. చంద్రగిరి వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుటుంబంపై టీడీపీ ఎమ్మెల్యే పులివర్తి నాని విరుచుకుపడ్డారు. చెవిరెడ్డి కుటుంబం చేసిన అవినీతి, అక్రమాలపై తన వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయని, వారం రోజుల్లోనే చెవిరెడ్డికి 'సినిమా చూపిస్తా' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా తండ్రి పేరు చెప్పుకుని కోట్లు సంపాదిస్తూ, గర్వంతో ఊగిపోతున్నారంటూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిపై మండిపడ్డారు. మోహిత్ రెడ్డి చేసేవి చిన్నపిల్లల చేష్టలని, తమ నాయకుడు నారా లోకేశ్ పేరు ఎత్తితే ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన తెగేసి చెప్పారు. లోకేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం శ్రమిస్తున్నారని, ఆయన పనితీరును విమర్శించే స్థాయి మోహిత్ రెడ్డికి లేదని నాని ధ్వజమెత్తారు. వెన్నుపోటు రాజకీయాలకు చెవిరెడ్డి కుటుంబమే బ్రాండ్ అంబాసిడర్ అని పులివర్తి నాని ఎద్దేవా చేశారు. భూమన కరుణాకర్ రెడ్డి, విజయసాయి రెడ్డి, వేమిరెడ్డి వంటి నేతలనే కాకుండా, చివరకు జగన్‌ను కూడా మోసం చేసిన చరిత్ర ఆ కుటుంబానిదని విమర్శించారు. మద్యం డబ్బులు లెక్కిస్తున్న వీడియోల్లో కనిపిస్తున్న కోట్లాది రూపాయల నగదు ఎక్కడి నుంచి వచ్చిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తుడా వ్యవహారంలో జరిగిన భారీ అవినీతిపై విచారణ వేగంగా సాగుతోందని, అవినీతికి సహకరించిన ఏ అధికారిని వదిలిపెట్టేది లేదని, వారం రోజుల్లోనే సస్పెన్షన్లు మొదలవుతాయని హెచ్చరించారు. టీడీపీ కార్యకర్తలను భయపెట్టడం ఎవరి వల్ల కాదని అన్నారు. కక్షపూరిత రాజకీయాలకు తాను దూరంగా ఉన్నానని, కానీ తమపై అభాండాలు వేస్తే సహించబోనని స్పష్టం చేశారు.

# ఉప్పల్ మెట్రో రైలు స్టేషన్‌కు బాంబు బెదిరింపు

హైదరాబాద్ నగరంలోని ఉప్పల్ మెట్రో రైలు స్టేషన్‌కు బాంబు బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. మెట్రో స్టేషన్‌లో బాంబు పెట్టినట్లు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేశాడు. మెట్రో రైలు స్టేషన్ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. అప్రమత్తమైన పోలీసులు, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో అనుమానాస్పద వస్తువులు ఏవీ లభించకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. మెట్రో రైలు స్టేషన్‌లో ఎలాంటి బాంబు లభ్యం కాలేదని పోలీసులు వెల్లడించారు. ఫోన్ చేసిన నెంబర్ ఆధారంగా ఆ వ్యక్తి ఎవరో ఆరా తీసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

## యూరప్ పర్యటనకు జగన్‌కు గ్రీన్ సిగ్నల్

- మొదటి పేజి తరువాయి

కోర్టు ఆయనకు అనుమతి మంజూరు చేసింది. అక్రమాస్తుల కేసు విచారణలో ఉన్న నేపథ్యంలో, విదేశీ ప్రయాణాలకు కోర్టు అనుమతి తప్పనిసరి కావడంతో జగన్ ఈ పిటిషన్ దాఖలు చేశారు.అయితే, ఈ విదేశీ పర్యటనకు సంబంధించి న్యాయస్థానం కొన్ని కఠినమైన షరతులను విధించింది. ప్రయాణానికి ముందే తన పూర్తి పర్యటన వివరాలు, కాంటాక్ట్ నెంబర్లు, ఈ-మెయిల్ ఐడీ, అవసరమైన ష్యూరిటీ వివరాలను సీబీఐ అధికారులకు సమర్పించాలని ఆదేశించింది. ప్రస్తుతం ఏపీలో రాజకీయ సమీకరణాలు మారుతున్న తరుణంలో, జగన్ సుమారు మూడు వారాల పాటు విదేశీ పర్యటనకు వెళుతుండటం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. కుటుంబ సభ్యులతో కలిసి వ్యక్తిగత పర్యటన ముగించుకున్నాక, మే మధ్యలో ఆయన తిరిగి రాష్ట్రానికి చేరుకోనున్నారు.

# మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులకు బ్రేక్...

- మొదటి పేజి తరువాయి

ఈ బిల్లు, అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీని సాధించడంలో విఫలమైంది. రెండు రోజుల పాటు జరిగిన వాడీవేడి చర్చ అనంతరం జరిగిన ఓటింగ్‌లో బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు పోలయ్యాయి. సాధారణ మెజారిటీ లభించినప్పటికీ, రాజ్యాంగ సవరణకు తప్పనిసరి అయిన ప్రత్యేక మెజారిటీని పొందలేకపోవడంతో బిల్లు ఓటమి పాలైంది. ఈ బిల్లు ద్వారా లోక్‌సభలోని ప్రస్తుత 543 స్థానాలను 850కి పెంచాలని, నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తి చేశాక ఈ పెంపును అమలు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనితో పాటే, ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 33 శాతం మహిళా రిజర్వేషన్లను లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

బిల్లుపై జరిగిన చర్చలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా బలంగా తమ వాదనలు వినిపించారు. ఓటర్లు, ప్రజాప్రతినిధుల మధ్య నిష్పత్తిలో ఉన్న అసమానతను సరిదిద్దాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం నియోజకవర్గాల పునర్విభజన తప్పనిసరి అని ప్రభుత్వం పేర్కొంది. మహిళా రిజర్వేషన్ల విషయంలో ప్రతిపక్షాల వైఖరిని దేశంలోని మహిళలందరూ గమనిస్తున్నారని హెచ్చరించారు. నియోజకవర్గాల పునర్విభజనను కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మకంగా అడ్డుకుంటూ వస్తోందని, ఇప్పుడు కూడా అదే పనిచేస్తోందని అమిత్ షా ఆరోపించారు.అయితే, ప్రభుత్వ వాదనను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. మహిళా సాధికారత అనే ముసుగులో కేంద్ర ప్రభుత్వం రాజకీయ ఎత్తుగడకు పాల్పడుతోందని విమర్శించాయి. ఈ బిల్లు ఆమోదం పొందితే, జనాభా పెరుగుదల ఎక్కువగా ఉన్న ఉత్తర భారత రాష్ట్రాలకు రాజకీయంగా ప్రయోజనం చేకూరుతుందని, జనాభాను నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ఆందోళన వ్యక్తం చేశాయి. దక్షిణాది రాష్ట్రాల గొంతును అణచివేసే ప్రయత్నమే ఈ బిల్లు అని విపక్షాలు ఆరోపించాయి.

ఈ కీలక బిల్లు ఓటమి పాలవడంతో, దీనితో ముడిపడి ఉన్న నియోజకవర్గాల పునర్విభజన బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మహిళా కోటాను విస్తరించే సవరణ బిల్లులను కూడా ముందుకు తీసుకువెళ్లబోమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. ఈ ఓటమి మోదీ ప్రభుత్వ శాసనపరమైన రికార్డులో ఒక అరుదైన వైఫల్యంగా నిలిచిపోతుంది. అదే సమయంలో, తమ వాదనకు విజయం లభించిందని ప్రతిపక్షాలు భావిస్తున్నప్పటికీ, చట్టసభల్లో అడుగుపెట్టాలని ఆశిస్తున్న మహిళలకు మాత్రం రిజర్వేషన్ల కోసం నిరీక్షణ మరింత పెరిగింది. ఈ పరిణామంతో మహిళా రిజర్వేషన్ల భవిష్యత్తు మళ్లీ అనిశ్చితిలో పడింది.

పెన్ పవర్
మార్కాపురం - ప్రకాశం

# ఈవిఎంలకు పటిష్ట భద్రత



**జిల్లా కలెక్టర్‌కలెక్టరేట్ పెన్ పవర్ ఒంగోలు ఏప్రిల్ 17**

జిల్లాకు సంబంధించి ఈవిఎంలను భద్రపరిచిన గోడౌన్ వద్ద నిరంతరం పటిష్ఠమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి. రాజాబాబు, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు సాధారణ తనిఖీల్లో భాగంగా శుక్రవారం ఒంగోలు నగరంలోని మామిడిపాలెంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (ఇవిఎం) గోదాములను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి గోదాములకు వేసిన సీళ్లను పరిశీలించారు. అక్కడి భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ వెంట విజయవాడ ఎలెక్షన్ సెల్ డిప్యూటీ సిఈఓ ఎస్. ఆంజనేయులు, ఒంగోలు డిఆర్ఓ చిన ఓబులేసు, కలెక్టరేట్ సూపరింటిండెంట్ శ్రీనివాస రావు, ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

## - ఎమ్మెల్యే దామచర్లకు మంత్రి లోకేష్ హామీ



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 17**

ఒంగోలు నియోజక అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు కు హామీ ఇచ్చారు. శుక్రవారం ఉండవల్లి లోని మంత్రి నివాసంలో ఎమ్మెల్యే దామచర్ల మర్యాదపూర్వక కలిశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన నారా లోకేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రకాశం జిల్లా తో పాటు ఒంగోలు నియోజకవర్గంలోని పలు సమస్యలను మంత్రి దృష్టికి దామచర్ల తీసుకెళ్లారు. ప్రధానంగా జిల్లా లోని ఆంధ్రకేసరి యూనివర్సిటీ అభివృద్ధి కి నిధులతో పాటు టీచింగ్ స్టాఫ్ సమస్యను తీర్చాలని కోరారు. ఒంగోలు నగరంలోని నల్ల కాలువ, పోతురాజు కాలువ అభివృద్ధి కి త్వరగా నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కొత్తపట్నం మండలం లోని కే.పల్లెపాలెం లోని ఎంపీపీ స్కూల్ ని జడ్పీ స్కూల్ గా అప్ గ్రేడ్ చేయాలని, ఒంగోలు నగరంలోని సెంట్రల్ లైబ్రరీ ని ఆధునీకరించి డిజిటల్ లైబ్రరీ గా మార్చుటకు నిధులు మంజూరు చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు.



# జనగణన-2027లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కుటుంబ వివరాల నమోదు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 17**

జనగణన-2027 ప్రక్రియ 'స్వీయ గణన' కార్యక్రమంలో భాగంగా తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా శుక్రవారం తమ.. తమ కార్యాలయాల్లో జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు నమోదు చేసుకున్నారు. జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ జనగణన - 2027 ప్రక్రియ 'స్వీయ గణన' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవాలని కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జనగణన-2027 ప్రక్రియలో భాగంగా జిల్లాలో మొదటిసారిగా 'స్వీయ గణన' కార్యక్రమంలో భాగంగా వివిధ వర్గాల ప్రజలు తామే స్వయంగా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకునేందుకు వీలుగాఈ నెల 16 నుండి 30వ తేదీ వరకు 15 రోజుల పాటు షెడ్యూల్ జారీ చేయడమైనదన్నారు. అందులో భాగంగా నేను స్వయంగా 'స్వీయ గణన' కార్యక్రమం నిర్వహణలో భాగంగా మా కుటుంబ వివరాలను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు.







ప్రజలు కూడా ఈ జనగణన కార్యక్రమానికి సహకరించి తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రెగ్యులర్ ఇండ్ల గణన సందర్భంగా మే 1 నుండి 30 వరకు గ్రామ సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తారని, వారు అడిగిన సమాచారాన్ని సమగ్రంగా అందించి సహకరించవల సిందిగా విజ్ఞప్తి చేశారు. జనగణన ప్రక్రియలో భాగంగా గణనకర్తలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీలు, బ్యాంక్ వివరాలు లేదా ఇతర వ్యక్తిగత గోప్య సమాచారం, సర్టిఫికెట్లు అడగరని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. జనగణన పేరుతో డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా మోసాలకు పాల్పడే వ్యక్తుల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా, ఫోన్ కాల్స్ లేదా ఇతర మార్గాల ద్వారా ఎవరైనా ఓటీపీలు, బ్యాంక్ వివరాలు లేదా వ్యక్తిగత సమాచారాన్ని అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వవద్దన్నారు. ప్రజల సహకారంతోనే జనగణన కార్యక్రమం విజయవంతంగా పూర్తవుతుందని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఇంచార్జి మునిసిపల్ కమీషనర్ రాంభూపాల్ రెడ్డి, జనగణన నమోదు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి వంటి మాదకద్రవ్యాలు, నేరాలు నియంత్రణే లక్ష్యంగా కార్డన్ సెర్చ్





**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 17:**

మాదక ద్రవ్యాల నిర్మూలనే, శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ అసాంఘిక కార్యకలాపాల కట్టడి లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కందుకూరు డిఎస్పి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో లింగసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్ద పవని గ్రామంలో పరిసర ప్రాంతంలో విస్తృత స్థాయిలో ఆపరేషన్ వజ్రా ప్రహార్ లో భాగంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో కందుకూరు సిఐ అన్వర్ బాషా, గుడ్లూరు సీఐ నరేష్ కుమార్, లింగసముద్రం ఎస్సై రాంబాబు, వివి పాలెం ఎస్ఐ మరిది నాయుడు, కందుకూరు టౌన్ ఎస్ఐ నాగరాజు, కందుకూరు రూరల్ ఎస్సై బాలకృష్ణ సిబ్బంది 42 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ పరికరాల ద్వారా అనుమానితుల తనిఖీ చేశారు.తనిఖీలలో భాగంగా గంజాయి ఇతర మాదక ద్రవ్యాల నిల్వ, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి ఇళ్లు, దుకాణాలు, గంజాయి కేసుల్లోని పాత ముద్దాయిల ఇళు ఇతర ప్రదేశాలను సోదాలు చేశారు. సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 44 మోటార్ సైకిల్, మూడు ఆటోలు ఒక కారు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కొందరు వాహన యజమానులకు చలానాలు విధించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, కొత్త చట్టాలు, మహిళలపై నేరాలు వాటి శిక్షల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. తదనంతరం "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో స్థానిక ప్రజలతో కలిసి గంజాయికి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. యువత, వ్యాపారులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని "గంజాయిని పారదోలుదాం -- డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడుదాం" అంటూ ప్రతిజ్ఞ చేశారు. కందుకూరు డిఎస్పీ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ గంజాయి మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, ఉపాధి వంటి వాటిపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్ విక్రయం లేదా వినియోగానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలని సూచించారు.


# 5 రూపాయలతో కడుపు నిండుతోందయ్యా

**-చంద్రబాబు చల్లగా ఉండాలి**

**-అన్న క్యాంటీన్ పరిశీలించిన ఎమ్మెల్యే ఇంటూరి**

**- పేదలతో కలిసి భోజనం**

**-రుచి, శుచి ఎలా ఉందంటూ ఎమ్మెల్యే పలకరింపు**





**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 17**


పట్టణంలోని అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మికంగా పరిశీలించారు. మెనూ ప్రకారం ఆహారం, పదార్థాల నాణ్యత, క్యాంటీన్ లో పరిశుభ్రతను దగ్గరగా గమనించారు. పదార్థాలు రుచిగా ఉన్నాయా లేదా, సిబ్బంది ప్రవర్తన ఎలా ఉందంటూ ఆరా తీశారు. అలాగే ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, వారి వివరాలు తెలుసుకున్నారు. పేదలు, స్థానిక నేతలతో కలిసి క్యాంటీన్ లోనే ఎమ్మెల్యే భోజనం చేశారు. కూరలు చక్కగా ఉన్నాయని, అందరూ సంతృప్తిగా కడుపునిండా భోంచేస్తున్నారని నాగేశ్వరరావు సంతోషం వ్యక్తం చేశారు. తక్కువ ధరకే పేదల కడుపు నింపాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు గారి ఆలోచనతో అన్న క్యాంటీన్లు ఏర్పాటు కాగా ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.క్యాంటీన్ పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, భోజనానికి వచ్చే వారి పట్ల మర్యాదతో వ్యవహరించాలని సిబ్బందికి ఎమ్మెల్యే గారు సూచించారు. పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పలువురు నాయకులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.


# 30 సంవత్సరాల కళ, 8 గ్రామాల ప్రజల కోరిక నెరవేర్చిన ఎమ్మెల్యే ముత్తుముల

## ఆర్ అండ్ బీ రోడ్డుకు 4 కోట్లు మంజూరు చేయించిన ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 17**

రాచర్ల మండలం, సోమిదేవిపల్లె పంచాయతీ లోని సంగపేట గ్రామంలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాలతో ఆర్ అండ్ బీ డి.ఈ రాంబాబు మండల టీడీపీ నాయకులు పర్యటించారు.సంగపేట గ్రామం నుండి జేబిబీబిక్రిష్ణాపురం గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణాన్ని త్వరలో చేపడతామని ఆర్ అండ్ బీ డీఈ అన్నారు. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి కృషి వల్లే ప్రభుత్వం ఈ రోడ్డు నిర్మాణానికి ఆర్ అండ్ బీ ద్వారా నాలుగుకోట్ల రూపాయలు మంజూరయ్యాయని, ఆ నిధులతో నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం కోసం ఈ ప్రాంత ప్రజలు, స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా స్పందించిన ఆయన ప్రభుత్వంతో మాట్లాడి నాలుగు కోట్లు మంజూరు చేయించారని అన్నారు. త్వరలో రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈసందర్భంగా మండల





తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఇక్కడి నుండి జిల్లా కేంద్రమైనా మార్కాపురం వెళ్ళుటకు సుమారు 15 కిలోమీటర్లు పైగా దూరం తగ్గుతుందని అలాగే 30 సంవత్సరాల కళ, 8 గ్రామాల ప్రజల కోరిక నెరవేర్చిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# గవర్నమెంట్ హాస్పిటల్‌కు కూలింగ్ వాటర్ ఫ్రిజ్ బహుకరించిన బీజేపీ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 17**

గిద్దలూరు పట్టణ లో గవర్నమెంట్ హాస్పిటల్ కు యువ బీజేపీ నాయకులు దప్పిలి వినోద్ కుమార్ రెడ్డి తండ్రి దప్పిలి ప్రసాద రెడ్డి జ్ఞాపకార్థం హాస్పిటల్ కు వచ్చే పేషెంట్ ల కు వేసవి తాపానికి చల్లని నీటిని అందించే ఉద్దేశ్యం తో కూలింగ్ వాటర్ ఫ్రిజ్ ను బహుకరించార. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా ఏం ఎల్ ఎ అశోక్ రెడ్డి సోదరులు టిడిప నాయకులు ముత్తు ముళ్ళ కృష్ణ కిషోర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభింపచేశారు. ఈ కార్యక్రమం పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ ,బీజేపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాషి వెంకట రామాంజనేయులు, ఓ బి సి మోర్చా జిల్లా కార్య వర్గ సభ్యులు వీర చక్రము, గిద్దలూరు మార్కెట్ యార్డ్ బోర్డు మెంబర్ బాదుల్లా, సంతోష్ కుమార్, మునగ నూరి రామక్రిష్ణ, రాచర్ల మండల బీజేపీ జనరల్ సెక్రటరీ ధనలక్ష్మి,హాస్పిటల్ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది.

# పొదిలిలో ఓబుల్ రెడ్డిని కలసిన దేశం నాయకులు



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 17**

పొదిలిలో తెలుగుదేశం నాయకులు మీగడ ఓబుల్ రెడ్డి ని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కలుసుకున్నారు. ఓబుల్ రెడ్డిని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా నియమిస్తూ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భాన్ని పునస్కరించుకొని శుక్రవారం నాడు పట్టణంలోని ఓబుల్ రెడ్డి నివాసానికి తెలుగుదేశం నాయకులు వెళ్లి, ఆయనను శాలువా, పూలదండలతో సత్కరించి, తమ అభినందనలు తెలియజేశారు. ఓబుల్ రెడ్డి ని కలసిన వారిలో మర్రిపూడి ఎం పి పి వాకా వెంకటరెడ్డి, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, నాయకులు వేంపాటి పోలిరెడ్డి, షేక్ అల్లా బకాష్, వీరిశెట్టి సురేష్, షేక్ రసూల్, ఎస్ షబ్బీర్, ముల్లా గౌస్, షేక్ మౌలాలి, ఆర్ శ్రీను తదితరులు ఉన్నారు.

# స్వీయ గణనపై అవగాహన కల్పించిన గువ్వల రామకృష్ణ





**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 17**

మండల కేంద్రంలోని సి. ఎస్. పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనగణన- 2027 రెండవ బ్యాచ్ శిక్షణా కార్యక్రమం మూడవ రోజు శుక్రవారం ముగిసింది. ఈ శిక్షణకు ఫీల్డ్ ట్రైనర్లు గువ్వల రామకృష్ణ, లక్కిపోగు ఆంటోనీ ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు ఇండ్ల జాబితా, జనగణన విధానంపై అవగాహన కల్పించారు.ముగింపు సందర్భంగా సి.ఎస్.పురం మండల కేంద్రంలో ఇంటింటికి వెళ్లి స్వీయ గణన విధానం గురించి ప్రజలకు వివరించారు. మొబైల్ ద్వారా ఆన్లైన్ పోర్టల్ లో తమ కుటుంబ వివరాలను ఎలా నమోదు చేసుకోవాలో ఇంటి యజమానులకు సూచనలు అందించారు. ఈ సందర్భంగా పలువురు స్వీయ గణన నమోదు చేసుకున్నారు. ఫీల్డ్ ట్రైనర్లు గువ్వల రామకృష్ణ, లక్కిపోగు ఆంటోని మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 30వ తేదీ వరకు స్వీయ గణనకు అవకాశం కల్పించిందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే మే 1 నుండి 30 వరకు గ్రామ సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరిస్తారని, వారికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మానందరెడ్డి, ఏపీఎం లక్ష్మీనారాయణ, సచివాలయాల సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 179 మంది వివోఏలకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ

## -కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు -టెక్నాలజీని నిత్యం ఫాలో అవ్వండి -పొదుపు గ్రూపులను మరింత బలోపేతం చేయాలని సూచన

**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 17:**

జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కందుకూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల వివోఏ లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరగగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.179 మందికి ఫోన్లు అందజేశారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పొదుపు గ్రూపులకు చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని, అప్పటినుంచి మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడేలా రుణాలు అందిస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం ఒక్కొక్క గ్రూపుకు గరిష్టంగా 20 లక్షలు వరకు బ్యాంకులు రుణాలు అందిస్తున్నాయన్నారు. గతంలో రుణాలు తీసుకున్న మహిళలు పాడిపరిశ్రమ కోసం వాటిని ఉపయోగించుకునే వారని, ప్రస్తుతం వ్యాపారాల మీద దృష్టి పెట్టి మంచి భవిష్యత్తు సంపాదించుకుంటున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. వివోఏలు ప్రతి మహిళను పొదుపు గ్రూపుల్లో చేర్చే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. వారిలో చైతన్యాన్ని కలిగించాలన్నారు. గతంలో స్వర్గీయ ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి హక్కులు వాటాలు కల్పించారని ఎమ్మెల్యే గుర్తుచేస్తూ... చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక డ్వాక్రా గ్రూపుల ఏర్పాటుతో మహిళలకు అండగా నిలిచారని



అన్నారు. అలాగే స్థానిక సంస్థల్లో మహిళలకు ఎక్కువ అవకాశాలు కల్పించారని చెప్పారు. ప్రస్తుతం చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లు ఆమోదం పొందబోతోందని, ఇది మహిళామూర్తులు సాధించిన విజయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రోజురోజుకు మారుతున్న టెక్నాలజీ పై వివోలు అవగాహన పెంచుకొని విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు.



గ్రామస్థాయిలో సమస్యలను గుర్తించి తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని, తద్వారా నియోజకవర్గ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఇంచార్జ్ ఎంపీడీవో ఓబులేసు, కందుకూరు మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మేడికొండ కెజియా, ఉలవపాడు అధ్యక్షురాలు సుగుణమ్మ, ఏపిఎంలు సింహాద్రిరావు, సురేష్, కృష్ణయ్య, చినబాబు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు విద్యపై ఆసక్తి పెంచాలి...

## సూపర్వైజర్ కె.వి. సుబ్బమ్మ



**పుల్లల చెరువు పెన్ పవర్ ఏప్రిల్ 17**

పుల్లల చెరువు మండలం యండ్రపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ మెయిన్ సెంటర్‌లో 8వ పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల సమగ్ర విద్యాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలో విద్యాపట్ల అవగాహన పెంపొందించడంలో కీలకంగా నిలిచింది.3 నుంచి 5 సంవత్సరాల మధ్య వయస్సు గల చిన్నారులు విద్యా సంవత్సరాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్వైజర్ కె.వి. సుబ్బమ్మ మాట్లాడుతూ చిన్నారులకు చిన్ననాటి నుంచే విద్యపై ఆసక్తి పెంచడం అత్యంత అవసరమని అన్నారు.మానసిక, శారీరక అభివృద్ధికి ప్రాథమిక విద్య పునాది వంటిదని, బాల్యంలోనే మంచి అలవాట్లు అలవరచి, విద్యపై దృష్టి సారిస్తే భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించడం సులభమవుతుందని అన్నారు.గ్రామస్థుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులు పాటలు, ఆటలు, నృత్యాలు, వినోదాత్మక ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు. వారి ప్రతిభను చూసి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో 5 సంవత్సరాలు పూర్తయిన చిన్నారులను పాఠశాలలో చేర్పించే నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న చిన్నారుల తల్లిదండ్రులను ప్రత్యేకంగా ఆహ్వానించి, తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదు చేయించాలని ప్రోత్సహించారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులకు పిల్లల పోషణ, ఆరోగ్య సంరక్షణ, విద్యాపట్ల బాధ్యతలపై అవగాహన కల్పించారు. చిన్నారుల భవిష్యత్తు బలంగా ఉండాలంటే ప్రారంభ దశ నుంచే సరైన దిశలో విద్య అందించాల్సిన అవసరం ఉందని వివరించారు.గ్రామంలోని తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని తమ పిల్లల విద్యపై ఆసక్తి కనబరిచారు. చిన్నారుల భవిష్యత్తు కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని గ్రామ పెద్దలు సూచించారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఎం.ఎల్.హెచ్.పీ రాజు, సర్వేయర్ రమేష్, అగ్రికల్చర్ అసిస్టెంట్ మీరావలి, విఆర్ఓ ఘని, హోమియో డాక్టర్ యాకోబు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎస్.కె. షాహీదా, డి. రాజేశ్వరి, డి. శంకరి బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం పట్టణంలో వాహన తనిఖీలు





**మార్కాపురం రూరల్ పెన్ పవర్ ఏప్రిల్ 17**

మార్కాపురం పట్టణం జిల్లా అయిన నేపథ్యంలో ప్రతిరోజు పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని మార్కాపురం టౌన్ ఎస్ఐ సిహెచ్ అహరోను సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహనాలను మరియు త్రిబుల్ రైడింగ్, ఆటోలని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా విధించారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడుపుతున్నట్టు తెలిస్తే కఠినంగా చర్యలు ఉంటాయన్నారు. ఈ తనిఖీలలో కానిస్టేబుళ్లు మరియు ట్రాఫిక్ హోంగార్డులు పాల్గొన్నారు.

# త్రిసభ్య కమిటీలో సభ్యునిగా కోనంగి వెంకటకొండయ్య నియామకం

## పశుపోషకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా -వెంకట కొండయ్య

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 17**

ఉమ్మడి ప్రకాశం జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార యూనియన్ త్రిసభ్య కమిటీలో సభ్యునిగా మండలంలోని వెంకటాయచెరువు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మండల క్లస్టర్ ఇన్చార్జి కోనంగి వెంకటకొండయ్యను రాష్ట్ర పశుసంవర్ధక శాఖ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో మండలంలోని టిడిపి నాయకులు, పశుపోషకులు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా కోనంగి వెంకటకొండయ్య మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, అలాగే జిల్లా, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో కొత్త ఊపిరి నింపుతున్నాయని, ముఖ్యంగా పశుసంవర్ధక రంగానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం వల్ల గొర్రెల పెంపకందారులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. రైతులు, పశుపోషకులకు సబ్సిడీలు, వైద్య సేవలు, బీమా వంటి పథకాలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ గ్రామ స్థాయిలో పశు పోషకులతో మమేకమై



గొర్రెల పెంపకం దారుల సమస్యలను గుర్తించి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని అన్నారు ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ కోనంగి వెంకట కొండయ్య మారుమూల ప్రాంతంలో జన్మించి ఉన్నత విద్యను అభ్యసించి చిన్న వయసులోనే టిడిపి పార్టీ లో చేరి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు వెంకట కొండయ్య నియామకంతో పశు పోషకులకు మరింత మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# హిజ్రాలకు కౌన్సిలింగ్ ఇచ్చిన గిద్దలూరు పోలీసులు



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 17**

ఇంచార్జ్ ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు గిద్దలూరు పట్టణం లో ని హిజ్రా లకు అర్బన్ సీఐ సురేష్, రూరల్ సీఐ రామకోటయ్య కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది. గిద్దలూరు మండలం లోని ప్రజలను హిజ్రాలు బెదిరించి డబ్బులు వాసులు చేస్తే సహించమని చట్టపరంగా వారి పై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. సమాజం లో హిజ్రాలు గౌరవంగా బ్రతకాలని అర్బన్ సీఐ సురేష్ , రూరల్ సీఐ రామకోటయ్య హితవుపలికారు.

# రీ-సర్వేకు రైతులు సహకరించాలి -మార్కాపురం ఆర్డీవో ప్రభాకర్

**అర్ధవీడు, పెన్ పవర్, ఏప్రిల్ 17**

రీ సర్వేకు రైతులు సహకరించాలని మార్కాపురం ఆర్డీవో ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పాపినేనిపల్లె సచివాలయం నందు రీసర్వే పై ఆయన ప్రసంగించారు. భూ రికార్డుల సక్రమీకరణకు చేపట్టిన రీ-సర్వే కార్యక్రమం వేగంగా కొనసాగుతోందని ఆర్డీవో ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ సరిహద్దుల స్పష్టత, రైతులకు హక్కుల రక్షణ కోసం రీ-సర్వే కీలకమని అన్నారు. ఆధునిక సాంకేతిక పరికరాలతో సర్వే నిర్వహిస్తూ, ఎటువంటి లోపాలు లేకుండా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రైతుల నుంచి వచ్చే అభ్యంతరాలను వెంటనే పరిష్కరించాలని, పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. తహశీల్దార్ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ సర్వే పూర్తయిన తర్వాత భూ రికార్డులు డిజిటల్ రూపంలో అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. స్థానిక ప్రజలు కూడా సహకరించి, తమ పత్రాలను సమర్పించాలని కోరారు. అధికారులు సమన్వయంతో పని చేస్తే నిర్ణీత గడువులో రీ-సర్వే పూర్తవుతుందని ఆర్డీవో ప్రభాకర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం రైతులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో మదార్ వలి, వీఆర్ఏలు, సర్వేయర్ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఆనికాళ్లపల్లి ప్రజలకు చేరువైన ఆయుర్వేద వైద్య సేవలు

## ఆయుర్వేదం పై అవగాహన కల్పించిన డాక్టర్ పుండరీకాక్షరావు






**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 17**

మండలంలోని ఆనికాళ్లపల్లి గ్రామంలో శుక్రవారం అరివేముల ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ పుండరీకాక్షరావు ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పుండరీకాక్షరావు ఆయుర్వేద వైద్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా డాక్టర్ పుండరీకాక్షరావు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో జీవనశైలి మార్పులు కారణంగా అనేక దీర్ఘకాలిక వ్యాధులు పెరుగుతున్నాయని, ఆయుర్వేద వైద్యం ద్వారా సహజ పద్ధతుల్లో వాటిని నియంత్రించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా నడుము నొప్పి, మోకాళ్ల నొప్పి, షుగర్, బీపీ, చర్మ వ్యాధులు, దగ్గు, ఆయాసం, అజీర్ణం, ఆకలి లేకపోవడం, తలనొప్పి, నిద్రలేమి వంటి సమస్యలకు ఆయుర్వేద చికిత్స మంచి ఫలితాలను ఇస్తుందని వివరించారు. ప్రజలు రోజువారీ జీవనంలో సరైన ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని ప్రతిరోజు పండ్లు కూరగాయలు ఆకుకూరలు పాలు గుడ్లు వంటి పోషకాహార పదార్థాలను ఆహారంలో భాగంగా తీసుకోవాలని సూచించారు అలాగే యోగాసనాలు, వ్యాయామం ద్వారా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా మానసిక ప్రశాంతతను కలిగిస్తాయని తెలిపారు ఔషధ మూలికల వినియోగం అలవాటు చేసుకోవాలని సూచించారు. శిబిరంలో వైద్యులు పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. రోగుల సమస్యలను ఓపికగా విని వారికి తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల్లో మంచి స్పందన లభించింది ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ఉపయోగకరమని, తమ ఆరోగ్య సమస్యలకు సరైన మార్గదర్శనం లభించిందని తెలిపారు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఈ శిబిరం ఎంతో ఉపశమనం కలిగంచిందని, ప్రజలకు చేరువై ఆయుర్వేద వైద్య సేవలు అందించడంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్య సిబ్బంది మంజూర్ అహ్మద్, దావూద్ ఖాజా, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వయ గణన ప్రతి పౌరుడి బాధ్యత...ఎంపీడీవో




**పుల్లల చెరువు పెన్ పవర్ ఏప్రిల్ 17**

మండల కేంద్రంలో స్వయ గణనపై విస్తృత అవగాహన కార్యక్రమం ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజలకు స్వయంగా గణన ప్రక్రియను ఎలా పూర్తి చేయాలో తెలియజేయడానికి అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.మండల పరిషత్ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీ ఆకట్టుకుంది. స్వయ గణన ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఫ్లకార్డులు, నినాదాలతో సచివాలయ సిబ్బంది పాల్గొని ప్రజల్లో చైతన్యం రేకెత్తించారు.అనంతరం ప్రజలతో మమేకమై గణన విధానం గురించి వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మరియదాస్ మాట్లాడుతూ స్వయ గణన ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. ఖచ్చితమైన వివరాలు అందించడం ద్వారా ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలవుతాయని పేర్కొన్నారు. గణన ప్రక్రియను సులభంగా పూర్తి చేసుకునే విధానంపై దశలవారీగా మార్గదర్శకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి-బొబ్బూరి రమేష్



**సి ఎస్ పురం, పెన్ పవర్ ఏప్రిల్ 17**

కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్ లో కనిగిరి శాసనసభ్యులు ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించుచున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మండలంలోని కంటి సంబంధిత వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం జననీ చారిటబుల్ ట్రస్ట్ శంకర్ కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం ను ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరమును ఏర్పాటు చేశారని అన్నారు కంటి సంబంధిత సమస్యలు ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరమైన వారికి శంకర్ కంటి వైద్యశాల నందు కంటి ఆపరేషన్లు చేయిస్తారని, గతంలో ఆపరేషన్ చేయించుకున్న వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తారని అన్నారు చికిత్స కోసం వచ్చేవారు తప్పనిసరిగా ఆధార్, ఓటర్ ఐడి, ఆరోగ్యశ్రీ కార్డు, మొబైల్ ఫోన్ నెంబర్ తీసుకురావాలని సూచించారు.

# నెమలిగుండ్ల రంగస్వామి బ్రహోత్సవాలో 16 రోజుల పండుగ వేడుకలో ముత్తుముల క్రిష్ణ కిశోర్





**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 17**

రాచర్ల మండలం జె. పుల్లల చెరువు సమీపంలోని నలమల్ల కీకారణ్యం లో ప్రకృతి సోయగాల మధ్య కొండకోన ల్లో వెలసిన ఈప్రాంత ఇలవేల్పు భక్తుల కొంగుబంగారం శ్రీనిమాలిగుండ్ల రంగనాయక స్వామి బ్రహోత్సవాలు అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. బ్రహోత్సవాలలో లక్షలాదిమంది భక్తులు స్వామిని, స్వామివారి కల్యాణాన్ని తిలకించి మ్రొక్కులు చెల్లించి పునీతలయ్యారు. అందులోభాగంగా శుక్రవారం రంగడి 16రోజుల పండుగను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. స్వామి వారికి శుక్రవారం ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిచారు. ఈకార్యక్రమం లో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరులు తెలుగుదేశం నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు కృష్ణకిశోర్ రెడ్డికి ఆలయమర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అర్చకులు వారి కుటంభ గోత్ర నామాలతో పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామి వారి శేషవస్త్రం బహుకరించి వేదాశీస్సులు అందజేశారు. ఈసందర్భంగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది అనంతరం ఈవేడుక సందర్భంగా ఏర్పాటు చేసిన ఎడ్లు బండలాగు పందెంను కృష్ణ కిషోర్ వృషభ రాజముల కు బండను పూజచేసి పందెం ప్రారంభించారు. సంప్రదాయంగా తలకు పాగా చుట్టి చేత ఛార్నకోలా ధరించి పగ్గాలు, ముల్లు కర్రను పట్టి ఎడ్లను అదిరించి ప్రారంభించారు. ఉత్కంఠభరితంగా సాగిన బండ పందెంను వేలాదిమంది ప్రోత్సాహకులు తిలగించారు. విజేతలైన వృషభ రాజముల కు భారీ నగదు బహుమతులు అంద జేశారు ఈ కార్యక్రమంలో ప్రముఖ క్యాన్సర్ నివారణ నిపుణులు బిజెపి బిల్ ఏ ఆకుల నగేష్ ,టిడిపి నాయకులు , పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో మూడు లక్షల 93000 రికవరీ




**పొన్నలూరు పెన్ పవర్ ఏప్రిల్ 17**

స్థానిక ఉపాధి కార్యాలయం వద్ద 17వ విడత సామాజిక తనిఖీలో భాగంగా ఎంపీడీవో పి సుజాత అధ్యక్షతన ప్రజా వేదిక నిర్వహించారు. 24 గ్రామ పంచాయతీలలో 05 జనవరి2026 నుండి03 ఫిబ్రవరి2026 వరకు గ్రామ సభలు నిర్వహించి, సభలో గుర్తించిన అంశాల మీద ప్రజా వేదికలో గ్రామాల వారీగా చర్చించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ జి . జోసఫ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో పనులు జరిగే ప్రదేశంలో నీరు,నీడ, ప్రధమ చికిత్సకు సంబంధించిన ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల వారిగా గుర్తించిన అంశాలను పరిశీలించి పనికొలతలలో వ్యత్యాసం వచ్చిన వాటికి ఫైన్ లు వేశారు. మండలం నందు మేజర్ గా మాస్టర్ తప్పిదాలు ద్వారా వచ్చిన మొత్తం రూ 235261, ఫైన్ లు ద్వారా రూ 158000 మొత్తం 393261 రూపాయలు ఫైన్ లు వేశారు. పండ్ల తోటల పెంపకంలో మొక్కలు లేని చోట, మొక్కలు చనిపోయిన చోట హార్టికల్చర్ ఆఫీసర్ గారి రిపోర్టు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ పి ఈ మల్లికార్జున, ఏపీ డి శ్రీనివాసరావు, ఏపీఓ సుధాకర్, ఈసీ కోటేశ్వరరావు, టి ఏ లు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై దాడి.. తొమ్మిది మంది అరెస్ట్



**కందుకూరు పెన్ పవర్,ఏప్రిల్ 17**

పట్టణంలోని కీసరగుంట కాలనీ యానాది సంఘం ఏరియాలో గల పొగాకు గోడౌన్ వద్ద పేకాట ఆడుతున్న స్థావరంపై శుక్రవారం పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో తొమ్మిది మంది వ్యక్తులను అరెస్టు చేసినట్లు టౌన్ ఎస్సై శివ నాగరాజు తెలిపారు. నిందితుల వద్ద నుండి రూ. 9,330 నగదు, 9 సెల్ ఫోన్లు 5 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై హెచ్చరించారు.

# జనగణనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొనాలి

## డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి



**మార్కాపురం పెన్ పవర్ ఏప్రిల్ 17**

రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జనగణన కార్యక్రమంలో ప్రతి పౌరుడు బాధ్యతతో భాగస్వామి కావాలని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ప్రజలను కోరారు. జనగణన అనేది కేవలం జనాభా సంఖ్యలను సేకరించే ప్రక్రియ మాత్రమే కాకుండా, ప్రభుత్వానికి ప్రజల అసలు అవసరాలు, జీవన ప్రమాణాలు, సామాజిక పరిస్థితులను అర్థం చేసుకునే కీలకమైన ఆధారం అని ఆయన పేర్కొన్నారు. ఖచ్చితమైన గణాంకాలు లభిస్తేనే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హుల వరకు చేరుతాయని, అభివృద్ధి ఫలాలు సమానంగా ప్రతి వర్గానికి అందేలా చేయవచ్చని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో ప్రజలందరూ తమ కుటుంబ వివరాలు, ఆర్థిక పరిస్థితులు, విద్యా స్థాయి, జీవన విధానం వంటి సమాచారాన్ని నిజాయితీగా అందించడం అత్యంత అవసరమని సూచించారు. జనగణనలో సమగ్రంగా, పారదర్శకంగా సేకరించిన సమాచారం ఆధారంగా భవిష్యత్‌లో ప్రభుత్వ విధానాలు రూపుదిద్దుకుంటాయని, ఇది రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అవుతుందని డాక్టర్ ఏలూరి తెలిపారు. ప్రజలు అందించే సరైన సమాచారం వల్లే విద్య, ఆరోగ్యం, ఉపాధి, గృహ నిర్మాణం వంటి కీలక రంగాల్లో సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరి భాగస్వామ్యం రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి మూలస్తంభమని పేర్కొన్న ఆయన, జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. అందువల్ల ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, ఖచ్చితమైన వివరాలను అందించి, మంచి పాలనకు తోడ్పడాలని డాక్టర్ రామచంద్రారెడ్డి కోరారు.

# మూలకు చేరిన చెత్త వాహనం




**కొనకనమిట్ల పెన్ పవర్ ఏప్రిల్ 17**

మండలంలోని నాగంపల్లి గ్రామంలో చెత్త సేకరణ కోసం ప్రభుత్వం అందజేసిన చెత్త వాహనం వినియోగంలో లేకుండా నిరుపయోగంగా పడి ఉండటం ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అవుతోంది.గ్రామ పరిశుభ్రత కోసం ప్రత్యేకంగా కేటాయించిన ఈ వాహనం మూలకు పడేసి ఉంచడం వల్ల గ్రామంలో చెత్త పేరుకుపోతుండగా, పారిశుద్ధ్య పరిస్థితులు రోజురోజుకు దిగజారుతున్నాయి.గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి రోజు చెత్త సేకరణ జరగాల్సి ఉండగా సంబంధిత సిబ్బంది నిర్లక్ష్య ధోరణి కారణంగా ఈ పనులు సక్రమంగా జరుగడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.చెత్త వాహనం ఉన్నప్పటికీ దాన్ని ఉపయోగించకుండా వదిలేయడం వల్ల చెత్తను ఎక్కడికక్కడ వేయడం జరుగుతోంది.దీనివల్ల దుర్వాసనలు వ్యాపించి,దోమలు పెరిగి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం గ్రామాల్లో పరిశుభ్రత కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ వాహనాలు, సదుపాయాలు కల్పిస్తున్నప్పటికీ, వాటిని సక్రమంగా వినియోగించకపోవడం బాధాకరమని స్థానికులు అంటున్నారు.ఈ విషయంపై సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.వెంటనే స్పందించి చెత్త వాహనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని, గ్రామంలో రోజువారీ చెత్త సేకరణ చేపట్టి గ్రామ పరిశుభ్రతపై దృష్టి సారించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఘనంగా చెరుకూరి పుట్టిన వేడుకలు

**పీసీ పల్లి, పెన్ పవర్ ఏప్రిల్ 17**

మురుగుమ్మి ఎంపీటీసీ సభ్యులు చెరుకూరి సతీష్ కుమార్ 40వ పుట్టిన రోజు వేడుకలను మండల పరిధిలోని పాటేటి గంగమ్మ తల్లి గుడి దగ్గర, పోతవరం, పెద్ద ఇర్లపాడు, పీసీ పల్లి గ్రామాల్లో తేదేపా నాయకులు, స్నేహితులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా కేక్ కట్ చేసి చెరుకూరి సతీష్ కుమార్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆ భగవంతుడు ఆశీస్సులు తమపై ఎల్లవేళలా ఉండాలని నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు.




# ఆటో నడుపుతూ జీవనం సాగించే ఓ తండ్రి కూతురికి ఇంటర్‌లో 466మార్క్స్



**కందుకూరు పెన్ పవర్,ఏప్రిల్ 17**

పట్టణంలో ఆక్స్ఫర్డ్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పూర్తి చేసిన షేక్ షాజియా 466/470 మార్కులతో టౌన్ ఫస్ట్ సాధించింది.అయితే షాజియా తండ్రి ఆజామ్ వలి కందుకూరు లో వృత్తి రీత్యా ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న ఓ మధ్య తరగతి కుటుంబానికి చెందిన వారు కాగా.. షాజియా పదవతరగతి కందుకూరు లోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదవటం గర్వనీయం.ఈ సందర్భంగా ఆ విద్యార్థిని ని శుక్రవారం ప్రభుత్వ పాఠశాల సిబ్బంది ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల యాజమాన్య సిబ్బంది కలిసి ఘనంగా సత్కరించారు. అనంతరం బిఆర్ ఆక్స్ఫర్డ్ యాజమాన్య సిబ్బంది ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి 10,000 ఆర్థిక సాయం అందించారు.ఈ సందర్భంగా షాజియా మాట్లాడుతూ.. చిన్నప్పటి నుంచే తల్లి,దండ్రుల కష్టం చూస్తూ పెరిగానని,కష్టపడి చదివి తన తల్లి,తండ్రులకి, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించినట్లు పేర్కొంది.అలాగే తనకి ఇంటర్ లో మంచి మార్కులు రావడానికి కళాశాల ఉపాధ్యాయుల ప్రోత్సాహం, వారు ఇచ్చిన ప్రోద్బలం మరువలేనదని కొనియాడింది. భవిష్యత్తులో ఇంకా బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగి తన తల్లి,దండ్రుల కలలను నిజం చేయాలని ఆశాభావం వ్యక్తం చేసింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ద్వారకా రాణి, ఉపాధ్యాయులు-సుబ్బరత్నం, మురళీకృష్ణ, మహల్యారావు,రోజ్ లీల, గీత, పలువురు ఉపాధ్యాయ సిబ్బంది విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు,ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు,పలువురు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని ఆ విద్యార్థిని ని అభినందించారు.

# అట్టహాసంగా ఒడా చైర్మన్ రియాజ్ జన్మదిన వేడుకలు

## పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన జనసేన పార్టీ శ్రేణులు

**కలెక్టరేట్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 17**

ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఒంగోలులో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు ఆంజనేయ స్వామి గుడిలో పూజా కార్యక్రమం నిర్వహించారు. నవ్య బ్లడ్ బ్యాంక్ లో రక్తదాన శిబిరం నిర్వహించి, మాతా శిశు వైద్యశాలలో ఒంగోలు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చిట్టెం ప్రసాద్ గారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సుజాతనగర్ ఐదో లైన్ వద్ద కృష్ణ పెన్నా ప్రాంతీయ కోఆర్డినేటర్ బొందిలో శ్రీదేవి ఆధ్వర్యంలో కేక్ కటింగ్.. చలివేంద్రం ప్రారంభించారు. బుల్లెట్ షోరూం వెనుక సమత వృద్ధాశ్రమంలో 31వ డివిజన్ అధ్యక్షులు వాసాని అంకబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చెన్నకేశవ స్వామి దేవస్థానం బోర్డు డైరెక్టర్ బండారు గిరి ఆధ్వర్యంలో 31వ డివిజన్ వడ్డిపాలెం నందు కేక్ కటింగ్ నిర్వహించి చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఏడో డివిజన్ కమ్మపాలెంలో చెన్నకేశవ స్వామి దేవస్థానం బోర్డ్ డైరెక్టర్ పల్ల ప్రమీల ఆధ్వర్యంలో ఆశ్రయం వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్ పండ్లు పంపిణీ చేశారు. 14వ డివిజన్ సంతపేటలో డివిజన్ అధ్యక్షులు ఉంగరాల మోహన్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఒంగోలు మార్కెట్






యార్డ్ వైస్ చైర్మన్ ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు కళ్యాణ్ ముత్యాల,రాయని రమేష్, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ కోఆర్డినేటర్ బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్,ఒంగోలు నగర ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు గోవింద్ కోమలి, మనోజ్ రాయల్,ఒంగోలు నగర సంయుక్త కార్యదర్శి సుంకర కళ్యాణి,9వ డివిజన్ అధ్యక్షులు నరసింహారావు, 14వ డివిజన్ అధ్యక్షులు ఉంగరాల మోహన్,16వ డివిజన్ అధ్యక్షులు అల్లూరి శ్రీహరి, ఉపాధ్యక్షులు శ్రీకాంత్,19వ డివిజన్ అధ్యక్షులు ఇమ్మడిశెట్టి శ్రీను,జనసేన నాయకులు ఏలూరి వెంకటేష్, ఫణి,రాజేంద్ర, మురళి,బండారు గిరి, ఈదుపల్లి శివ, మేకల నారాయణ,జనసేన పార్టీ వీర మహిళలు నక్క ప్రమీల, ఏడుంబాకుల అనూష, అనంతలక్ష్మి, కూటమి నాయకులు ఏడవ డివిజన్ మాజీ కార్పొరేటర్ రమణయ్య, 50 డివిజన్ మాజీ కార్పొరేటర్ అంబటి ప్రసాద్ రావు,ఒంగోలు నగర టిడిపి మాజీ అధ్యక్షులు బొల్లినేని వాసు, మార్కెట్ డైరెక్టర్ సూదనగుంట శ్రీనివాస్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# 20న మార్కాపురంలో జాబ్ మేళా



**గిద్దలూరు, పెన్ పవర్ ఏప్రిల్ 17**

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి రాష్ట్ర విభజన నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహించే జాబ్ మేళా నిర్వహణలో భాగంగా ఈ నెల 29వ తేదీన ఉదయం 9గంటలకు జిల్లా కేంద్రం మార్కాపురం పట్టణంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు గిద్దలూరు మున్సిపాలిటీ కమీషనర్ ఇ.వి రమణ బాబు తెలిపారు. సుమారు 50కి పైగా వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరై అభ్యర్థుల అర్హతలను అనుసరించి 3500 మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తారని తెలిపారు.

# ఒంగోలులో సమీపంలో ఫైవ్ స్టార్ హోటల్



**కలెక్టరేట్ ఒంగోలు,పెన్ పవర్ ఏప్రిల్ 17**

వేగంగా విస్తరిస్తున్న ఒంగోలు నగరంలో ఆతిథ్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నది. ఇప్పటికే నిర్మాణరంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన రవి ప్రియ హాస్పిటాలిటీస్ సంస్థ తాజాగా నగర సమీపంలోని చదలవాడలో సుమారు 100 కోట్ల రూపాయల నిర్మాణ వ్యయంతో 148 గదులతో ఫైవ్ స్టార్ హోటల్ నిర్మించడానికి ముందుకు వచ్చింది. ఈ మేరకు రవి ప్రియ సంస్థ సమర్పించిన ప్రతిపాదనలకు మార్చి 28న నిర్వహించిన రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో అనుమతి లభించింది. పలు ప్రోత్సాహకాలు అందించాలని పర్యాటక శాఖకు సిఫారసు చేసింది. ఈ నేపథ్యంలో దీనికి రాష్ట్ర పర్యాటక విధానం 2024-29 కింద పలు రాయితీలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తాజాగా రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ హోటల్ నిర్మాణానికి మూలనిధి పెట్టుబడి, స్టాంప్ డ్యూటీ, విద్యుత్ ఛార్జీలు, తదితర అంశాల్లో ప్రోత్సాహకాలు అందించనున్నారు. ఈ హోటల్‌లో 300 మందికి ఉపాధి కల్పించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సంస్థ చైర్మన్ కంది రవిశంకర్ శుక్రవారం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన విషయాలపై చర్చించారు.

# వైభవంగా శ్రీ అంకమ్మ తల్లి అభిషేకం, పల్లకి సేవ





**కందుకూరు పెన్ పవర్ ఏప్రిల్ 17**

ఆలయంలో అమ్మవారికి ప్రతి శుక్రవారం జరిగే అభిషేకం, పల్లకి సేవ కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు అమ్మవారికి అభిషేకం నిర్వహించి, కన్నుల పండుగ అలంకరించారు. మంచిరాజు షణ్ముఖ శ్రీహర్ష ధర్మపత్ని దుర్గా చిత్ర, బొమ్మిశెట్టి బాలకోటయ్య ధర్మపత్ని కామాక్షి దేవి, కుమారులు చక్రధర్ గుప్త, రోహిత్ ఉభయ దాతలుగా వ్యవహరించారు. సాయంత్రం అమ్మవారి పల్లకి సేవ ఎంతో వైభవంగా జరిగింది. అమ్మవారి పల్లకి సేవలో పడమటి పాలెంనకు చెందిన మహిళలు వేసిన కోలాటం, శ్రీ నటరాజనాట్యమండలి సరస్వతి నిలయం వారు చిన్నారులు వేసిన కోలాటం భక్తులను అలరించింది. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలు భక్తులు పాల్గొన్నారు.

# డా.నూకసాని బాలాజీకు అభినందనల వెల్లువ





**కల్చరల్ ఒంగోలు,పెన్ పవర్ ఏప్రిల్ 17**

జాతీయ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులైన డా.నూకసాని బాలాజీ ని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం ఒంగోలు భాగ్యనగర్ లోని టూరిజం క్యాంప్ కార్యాలయంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా లోని అన్ని నియోజకవర్గాల నుండి వచ్చిన పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎర్రగొండపాలెం, దర్శి, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, ఒంగోలు, చీరాల, సంతనూతలపాడు, కందుకూరు, కావలి నియోజవర్గాల్లోని పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. కష్టపడి పనిచేసే స్వభావం ఉన్న బాలాజీ గతంలో జిల్లా పార్టీ అధ్యక్షులుగా పని చేసే సమయంలో పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని తీరుస్తూ ముందు సాగారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ.. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. వెనుకబడిన వర్గాలైన బీసీలకు ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీ ప్రాధాన్యత ఇస్తూ పార్టీలో సముచిత స్థానాన్ని కల్పిస్తుందని అనడానికి నిదర్శనమే నూకసాని బాలాజీ కి జాతీయ ఉపాధ్యక్షులుగా పదవి ఇవ్వడం అని బీసీ వర్గాలు నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన పార్టీ నాయకులు కార్యకర్తలు, శ్రేయోభిలాషులు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డా.ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, కందుకూరు మాజీ శాసనసభ్యులు దివి శివరాం, ఒంగోలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, ఒంగోలు నగర మాజీ మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు పార్లమెంట్ కమిటీ నాయకులు షేక్ ఆరీఫా, గార్లపాటి శ్రీనివాసరావు, కసుకుర్తి అంకరాజు, తంజావూరి శ్రీనివాస మూర్తి, గడ్డం బాలయ్య, రాష్ట్ర కార్యదర్శి అడకస్వాములు, మాజీ ఏఎంసీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, ఒంగోలు పార్లమెంట్ మాజీ కార్యదర్శి కేసన శేషమ్మ, మాజీ కార్య నిర్వహక కార్యదర్శి తమ్మినేని వెంకటరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ డైరెక్టర్ నక్క శీను, కాటం రాజు టెంపుల్ చైర్మన్ గుమ్మా గంగరాజు, పొదిలి పోలేరమ్మ టెంపుల్ చైర్మన్ ముని శ్రీనివాసులు, జిల్లా సాంస్కృతి కమిటీ సభ్యురాలు చల్లా నాగేశ్వరమ్మ, కార్యక్రమ నిర్వాహకులు జాజుల శ్రీను, మహాత్మ జ్యోతిరావు పూలే నాటక కమిటీ సభ్యులు పాటిబండ్ల ఆనందరావు కేవెల్ నరసింహారావు, బంకా చిరంజీవి, సాగం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ జనార్ధన్ ను కలసిన ఆర్.ఎం.పి వైద్యుల సంఘం నాయకులు

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 17**

తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ టి. డి. జనార్ధన్ ను ఆర్ఎంపి వైద్యుల సంఘం కలిసింది. శుక్రవారం నాడు విజయవాడ తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో జనార్ధన్ ను ఉమ్మడి ప్రకాశం జిల్లాల ఆర్.ఎం.పి, పి.ఎం.పి పారామెడికల్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఎంపి వైద్యుల సంఘం నాయకులు మాట్లాడుతూ తమ సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూల వైఖరి అవలంబించేందుకు కృషి చేయాలని కోరారు. తమ సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్లి, సమస్యలు పరిష్కారం జరిగే విధంగా చూడాలని వారు ఎమ్మెల్సీ జనార్ధన్ ను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జనార్ధన్ స్పందిస్తూ ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి, పరిష్కారం జరిగేందుకు గట్టి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించినందుకు వైద్యుల సంఘం సభ్యులు ఎమ్మెల్సీ జనార్ధన్ ను తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఎమ్మెల్సీ జనార్ధన్ ను కలసిన



వారిలో రాష్ట్ర ఆర్ఎంపి, పి.ఎం.పి వైద్యుల సంఘం అధ్యక్షుడు ఎంఎల్ రాజు, రాష్ట్ర నాయకులు ఖాజావలి, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సయ్యద్ ఇమాంస, గుంటూ రీ భాస్కర్ తదితరులు ఉన్నారు.

# నూకసాని బాలాజీని కలసిన శ్రీనివాసులు



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 17**

తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక పోలేరమ్మ దేవస్థానం చైర్మన్ ముని శ్రీనివాసులు కలుసుకున్నారు. నూకసాని బాలాజీ ని జాతీయ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ముని శ్రీనివాసులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ ని పుష్పగుచ్చం అందజేసి ముని శ్రీనివాసులు ప్రత్యేకంగా తన శుభాకాంక్షలు తెలియజేశారు.

# జనగణన పై ఒకరోజు శిక్షణ



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 17**

గిద్దలూరులో జరుగుతున్న జనగణన శిక్షణ కార్యక్రమంలో వివేకానంద కాలనీలో ఎన్యూమరేటర్లకు డెమో కార్యక్రమం నిర్వహించారు. జనగణన సమయంలో కుటుంబ సభ్యుల వివరాలను ఎలా నమోదు చేయాలి, ఏయే అంశాలను నమోదు చేయాలి అనే విషయాలను ఈ కార్యక్రమంలో వివరించారు. . తహశీల్దార్ ఆంజనేయ రెడ్డి జనగణన పనులను కచ్చితంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఏఎస్ఓ ఫరిదా సుల్తానా బేగం, వీఆర్వో అచ్చయ్య పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన ముత్తుముల క్రిష్ణ కిశోర్



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 17**

రాచర్ల మండలం జె. పుల్లల చెరువు గ్రామంలో ఉండే జట్టి వెంకటేశ్వర్లు , గిద్దలూరు పట్టణంలోని నల్లబండ బజార్ లో ఉండే బీజేపీ నాయకులు పిడతల రమేష్ రెడ్డి అనారోగ్యం కారణంగా విశ్రాంతి తీసుకుంటున్న విషయం తేలుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి స్వయంగా వారి నివాసం వద్దకు వెళ్లి పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలి తెలిపారు. కార్యక్రమంలో రాచర్ల మండల నాయకులు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొని పరామర్శించారు.

# జాతీయ అవార్డు అందుకున్న "స్పందన" విద్యాసంస్థలు

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 17**

రాచర్ల మండల కేంద్రంలోని స్పందన విద్యాసంస్థలు మరో ప్రతిష్టాత్మక జాతీయ పురస్కారాన్ని సొంతం చేసుకున్నాయి. దేశవ్యాప్తంగా స్మార్ట్ క్లాసులను సమర్థవంతంగా నిర్వహిస్తున్న పాఠశాలల్లో మొదటి స్థానం సాధించినందుకు ఈ అవార్డును నేడు హైదరాబాద్‌లోని నోవోటెల్ హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో స్వీకరించినట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ విజయానికి ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల ప్రతిభ, తల్లితండ్రుల విశ్వాసం ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఆధునిక బోధనా విధానాలు, స్మార్ట్ క్లాస్ వ్యవస్థ ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి సాధ్యమైందని తెలిపారు. మా సంస్థపై విశ్వాసం ఉంచి సహకరించిన తల్లితండ్రులకు, నిరంతరం కృషి చేసిన ఉపాధ్యాయులకు, ప్రతిభ చాటిన విద్యార్థులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలతో ముందుకు సాగుతూ, విద్యా రంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.



## ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా చక్రపాణి



**గిద్దలూరు, పెన్ పవర్, ఏప్రిల్ 17**

ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా శాఖ ఉద్యోగుల సంఘాల్లో కీలక భూమిక పోషిస్తున్న ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా గిద్దలూరుకు చెందిన పి.చక్రపాణి యాదవ్ ఎంపిక కావడం పట్ల గిద్దలూరు డిపో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. 12 ఏళ్లపాటు గిద్దలూరు డిపో కార్యదర్శిగా,10ఏళ్ళపాటు నెల్లూరు జోనల్ జాయింట్ సెక్రటరీగా,వైస్ చైర్మన్ గా విశిష్ట సేవలు అందించారని,కార్మికుల సంక్షేమానికి ముందుండి పని చేశారని గుర్తు చేస్తూ, రాష్ట్ర సహాయ కార్యదర్శి హోదాలో కూడా కార్మికుల కోసం ఆయన పాటుపడతారనే విశ్వాసాన్ని వారు వ్యక్తం చేశారు.స్థానిక యూనియన్ నాయకులు,కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 17**

విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం మధ్యాహ్నం 3 గం నుండి సాయంత్రం 6 గం వరకు కర్నూలు రోడ్డు పేర్నమిట్ట, ప్రతిభ కాలేజ్,మీరా కాలనీ, లింగారెడ్డి కుంట,వై ఎస్ ఆర్ కాలనీ,పేర్నమిట్ట, ఇండస్ట్రియల్ ఎస్టేట్ , ఈనాడు ఆఫీస్, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఒంగోలు టౌన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె వి పాండురంగా రావు ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగ దారులందరూ గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## పల్లె నిద్రలో పాల్గొన్న కలెక్టర్ రాజాబాబు



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 17**

మర్రిపూడి మండలంలోని గుండ్ల సముద్రం గ్రామంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు పల్లెనిద్ర లో పాల్గొన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ రాజాబాబు ఆ గ్రామానికి చేరుకుని అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఇటీవల నిర్మించిన గ్రామంలోని అంతర్గత సిమెంట్ రోడ్డును పరిశీలించిన కలెక్టర్ రాజాబాబు వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలోని అభివృద్ధి పనులను పల్లె నిద్రలో భాగంగా కలెక్టర్ రాజాబాబు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ రాజాబాబు వెంట పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## లీడ్( సెలబ్రేటింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్ )నేషనల్ అవార్డు గెలుచుకున్న నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్

**కందుకూరు పెన్ పవర్ ఏప్రిల్ 17:**

నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ కందుకూరు వారు లీడ్ జాతీయస్థాయి అవార్డును పొందారు. శుక్రవారం హైదరాబాదులో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ వి.షాలినిరెడ్డి, యాజమాన్యం వి.మర్రెడ్డి లకు లీడ్ జాతీయ స్థాయి శిక్షా అవార్డును లీడ్ బృందం చేతుల మీదగా ప్రధానం చేయడం జరిగినది. ఈ అత్యుత్తమ ప్రతిభా అవార్డును సాధించిన నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ కు యాజమాన్యానికి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.






# ఏయూ శతాబ్ది ముగింపు వేడుకలు వైభవంగా నిర్వహణకు సిద్ధం




**వీవీఐపీ హాజరు నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రత, సమన్వయంపై కలెక్టర్ దృష్టి**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 17 :** ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలను ప్రతిష్టాత్మకంగా, వైభవం గా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమగ్ర ఏర్పాట్లు చేపడుతోంది. ఏప్రిల్ 27న జరగనున్న ముగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయ దానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయా లని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త కిశోర్ అధికారు లకు సూచించారు.శుక్రవారం ఏయూ సెనేట్ హాలులో వీసీ జి.పి. రాజశేఖర్, జాయింట్ కలె క్టర్ గొబ్బిళ్ల విద్యాధరి సమక్షంలో నిర్వహిం చిన సమీక్షా సమావేశంలో ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ భరత్ గుప్తా వర్చ్యువల్‌గా పాల్గొని పలు సూచనలు చేశారు.ముగింపు వేడుకలను ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించ నున్నారు. సుమారు 25 వేల మంది హాజరవు తారని అంచనా. మధ్యాహ్నం 4 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుంది. భారత ఉపరాష్ట్రపతి, రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్‌తో పాటు ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు.వేడుకల నిర్వహణ కోసం రెండు ప్రత్యేక కమిటీలను ఏ ర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అడ్వైజరీ కమిటీలో పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు ఉండగా, వర్కింగ్ కమిటీ జిల్లా అధికారులు, యూనివర్సిటీ సిబ్బందితో సమన్వయంగా పని చేస్తుంది.వీవీఐపీల రాకపోకలు, బస, భద్రత విషయంలో ఎటువంటి లోపాలు లేకుండా పటి ష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదే శించారు. కార్యక్రమానికి వచ్చే విద్యార్థులు, తల్లి దండ్రులు మధ్యాహ్నం 2 గంటలకే తమ స్థానా ల్లో కూర్చునేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. వీవీఐపీలు రాకముందు విద్యార్థుల కో సం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించనున్నారు.వేదిక, గ్యాలరీలు, సీటింగ్, పార్కింగ్, ఎలక్ట్రికల్ భద్రత, వైద్య సదుపాయా లు వంటి అన్ని అంశాల్లో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బీచ్ రోడ్, ఏయూ కన్వెన్షన్ హాల్ వద్ద ప్రత్యేక ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఆధునిక అంబులెన్సులు ఏర్పాటు చేయనున్నారు.

శతాబ్ది ఉత్సవాల ద్వారా ఆంధ్ర విశ్వవిద్యా లయం 100 ఏళ్ల ఘన చరిత్రను ప్రపంచానికి చాటిచెప్పేలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# పాడేరు ఐటీడీఏ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ధ్వజం



- **రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో పేరుకుపోతున్న ఫిర్యాదులు.. తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్**
- **ఎర్రబాయలు గ్రామస్తుల భూ వివాదంలో హైకోర్టు ఆదేశాలు బేఖాతర్.. కంటెంప్ట్ కేసు తప్పదని హెచ్చరిక**

**పాడేరు , పెన్ పవర్, ఏప్రిల్ 17:**అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ ఫిర్యాదులు పరిష్కారం కాకుండా పేరుకుపోవడానికి తహశీల్దార్ల నిర్లక్ష్యమే కారణమని, కిందిస్థాయి సిబ్బంది దీన్ని వరంగా భావించి ఫిర్యాదులను ఫోన్ విచారణలతోనే సరిపెడుతున్నారని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల నాగేశ్వరరావు ధ్వజమెత్తారు.

ఆదివారం పాడేరు ఐటీడీఏలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఈ సమస్యపై వినతిపత్రం అందజేశారు.

ఎర్రబాయలు గ్రామస్తులకు ప్రాణసంకటంగా మారిన భూ వివాదం.

పెదబయలు మండలం, ఇంజేరు పంచాయతీ, సరియపల్లి గ్రామంలో సుమారు 30 కుటుంబాలు కాయకష్టంపై ఆధారపడి జీవిస్తున్నాయి. సరియపల్లి గ్రామస్తులకు హామ్లెట్‌గా ఉన్న ఎర్రబాయలు గ్రామస్తులకు పూర్వం నుంచి సాగులో ఉన్న లిసర్వే నెం. 13 వీజలిభూములకు ప్రభుత్వం డి-పట్టాలు మంజూరు చేసి, సాగు హక్కుదారులుగా గుర్తిస్తూ పత్రాలు అందజేసింది.

కొండల్లో తుప్పలు తొలగించి, ఆ భూములను సాగుకు అనుకూలంగా, సారవంతంగా మార్చుకుని పంటలు వేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆ భూములను కాజేసే పన్నాగంతో కొంతమంది కావాలనే ఎర్రబాయలు గ్రామస్తులను బెదిరిస్తున్నారు. సర్వే నెం. 13 కాదు, 30 సర్వే నెంబర్ అని, అవి వనగరాయి గ్రామానికి చెందిన భూములని, తల్లాబు నారాయణ దొరకు చెందుతాయని నకిలీ పట్టాలు సృష్టించి, కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా కొన్ని రిపోర్టులు తయారు చేస్తూ కాలయాపన చేస్తున్నారని వాపోయారు.

ఈ భూ వివాదం జరుగుతున్న సమయంలో ఒక ఉన్నతాధికారి కూడా అస్వస్థతకు గురైనట్లు గ్రామస్తులు చెబుతున్నారు.

హైకోర్టు ఆదేశాలు బేఖాతర్

ఈ భూ తగాదా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వరకు వెళ్లగా, సరియపల్లి రెవెన్యూ పరిధిలో ఉన్న ఎర్రబాయలు గ్రామస్తుల సాగు భూములు జల్లి కాంతమ్మ మరియు మరో నలుగురికి చెందినవని, ఆ భూములను కాంతమ్మకు అప్పగించాలని లిబ్రొ చీశీ. 13513 శీట 2022లిలో హైకోర్టు స్పష్టంగా ఆదేశించింది.

అయినప్పటికీ రెవెన్యూ శాఖ అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ఎర్రబాయలు గ్రామస్తులకు ప్రాణసంకటంగా మారిందని ఆరోపించారు. లేని జిరాయితీ భూమికి నకిలీ పట్టా సృష్టించిన పెదబయలు తహశీల్దార్, ఎంఆర్ఐ, వీఆర్వో, సర్వేయర్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తప్పుడు నివేదికలతో ప్రజలను ఇబ్బంది పెట్టే అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో రెవెన్యూ సిబ్బందిపై కంటెంప్ట్ ఆఫ్ కోర్టు కేసు వేయడానికి వెనుకాడబోమని పత్రికాముఖంగా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు కొర్ర చిన్నారి, గెమ్మెల బొంజుబాబు, సోమేల బాలరాజు, జి. మాడుగుల పీసా సభ్యులు లకే రామకృష్ణ, దూసరి చిన్నారావు, కిల్లో రాజారావు, గెమ్మెల పంచాయతీ వందనపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పేదరికం అడ్డుకాదు..

- **ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల ప్రభంజనం.. ఇంటర్ ఫలితాల్లో అల్లూరి జిల్లా సత్తా**
- **జిల్లా విజేతలకు కలెక్టర్ నిషాంతి. టి అభినందనలు.. జ్ఞాపికలు, నిఘంటువులు బహుమతి**




**పాడేరు,పెన్ పవర్, ఏప్రిల్ 17:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కేజీబీవీల్లో చదువుకుని ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ నిషాంతి. టి బుధవారం ఘనంగా సత్కరించారు. పాడేరు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు, తెలుగు-ఇంగ్లీష్ నిఘంటువులు అందజేశారు.

కలెక్టర్ కీలక వ్యాఖ్యలు:

"కఠోర శ్రమ, క్రమశిక్షణ ఉంటే అసాధ్యమేమీ లేదని మన జిల్లా విద్యార్థులు నిరూపించారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతూ రాష్ట్ర స్థాయి పోటీని తట్టుకుని నిలబడటం గర్వకారణం. సమిష్టి కృషితోనే ఇంటర్ ఫలితాల్లో అద్భుత విజయాలు సాధించాం" అని కలెక్టర్ అన్నారు.

ర్యాంకుల పరుగులో జిల్లా దూకుడు:

గతేడాది సెకండ్ ఇయర్ ఫలితాల్లో 26 జిల్లాల్లో 20వ స్థానంలో ఉన్న అల్లూరి జిల్లా ఈ ఏడాది లి5వ ర్యాంకులికు దూసుకెళ్లింది. ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో గతంలో 14వ స్థానంలో ఉండేది. ఈ ప్రగతిని సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

సంకల్ప్' విజయం:

ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 100% ఉత్తీర్ణతే లక్ష్యంగా 50 రోజుల 'సంకల్ప్' ప్రత్యేక కార్యక్రమం నిర్వహించామని, కళాశాల పనివేళలను ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పొడిగించి, సాయంత్రం 4-5 గంటల వరకు స్టడీ అవర్స్ కేటాయించడం విజయానికి తోడ్పడిందని కలెక్టర్ వివరించారు.

జిల్లా విజేతలు వీరే:

ప్రభుత్వ జూనియర్ కళాశాలలు:

1. కె. శ్రీను -- సీఈసీ, అనంతగిరి
2. బి. నందిని -- బైపీసీ, హుకుంపేట
3. ఎస్.జి. జ్యోతి -- ఎంపీసీ, చింతపల్లి
4. వి. నాగేంద్ర ప్రసాద్ -- హెచ్ఈసీ, ముంచింగిపుట్టు

గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాలలు:

1. ఎంపీసీ: వి. జ్యోత్స్న 964, అరకు (బాలికలు) । కిల్లో జోసెఫ్ 964, అరకు (బాలురు)
2. బైపీసీ: పూజారి చాందిని రాజేశ్వరి 980, పాడేరు (బాలికలు)
3. సీఈసీ: వి. స్వాతి 908, అరకు (బాలికలు)
4. హెచ్ఈసీ: కొర్ర అనుష 948, పాడేరు (బాలికలు)
5. ఎంఈసీ: వంతల సూరిబాబు 837, పెదబయలు (బాలురు)
6. ఒకేషనల్-ూాడు: లోచల అస్మిత 970, పాడేరు (బాలికలు)
7. ఒకేషనల్ జ+ూా: పాతూను లావణ్య 959, పాడేరు (బాలికలు)

కేజీబీవీ విద్యార్థినులు:

1. చి. అనుష -- ఎంపీసీ 904, ముంచింగిపుట్టు
2. ఎస్. హన్షిక ప్రియ -- బైపీసీ 938, పెదబయలు
3. యు. అఖిల -- ఎంపీహెచ్‌డబ్ల్యు 938, పాడేరు
4. కె. ఝాన్సీ -- ఎంఈసీ 835, చింతపల్లి

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, ఐటీడీఏ పీవో ఆదిత్య వర్మ, డీఆర్వో నీలకంఠరావు, ఇన్‌ఛార్జ్ ఆర్డీవో ఎంవీఎస్ లోకేశ్వరరావు, డీఈవో కె. రామకృష్ణారావు, సర్వశిక్ష ఏపీసీ స్వామి నాయుడు, గిరిజన సంక్షేమ డీడీ పి.బి.కె పరిమళ, ఇంటర్ బోర్డు అధికారి భీమ్ శంకర్, పలు కళాశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఆధునిక నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. డీఎస్పీ రాఘవులు..





**చీపురుపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 17:** సమాజంలో పెరుగుతున్న ఆధునిక నేరాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని చీపురుపల్లి డిఎస్పి ఎస్ రాఘవులు సూచించారు. శుక్రవారం నాడు చీపురుపల్లి వి ఆర్ కె కళ్యాణ మండపంలో మహిళల పట్ల జరుగుతున్న దాడులు, తెలుసుకోవలసిన చట్టాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రత్యేకించి మహిళల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల పెంపుదల విషయంలో తల్లిదండ్రులు ప్రాథమిక స్థాయి నుండి నిగా పెట్టుకోవాలని కోరారు. సెల్ఫోన్ వాడకాలతో నేటి యువత పెడదోవ ఈ విధంగా పడుతున్నారు ఈ సందర్భంగా ఆయన వివరించారు. పిన్న వయసులోనే వ్యామోహాలకు గురై నేటి యువత భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆయన వివరించారు. అవగాహన లేని వయసులో ప్రేమ పేరుతో యువత పెడ తోవ పడుతున్న సందర్భాలను డీఎస్పీ మహిళలకు వివరించారు. యువత మేజర్లమంటూ ఇల్లు విడిచి వెళ్లిపోవడాన్ని ఆయన ఖండించారు.

## ప్రభుత్వ బడిని ఆదరించండి




**గిద్దలూరు (రాచర్ల) పెన్ పవర్ , ఏప్రిల్ 17**

నాణ్యమైన విద్యను ఉచితంగా అందించే ప్రభుత్వ బడులను ఆదరించాలని జె.పుల్లల చెరువు ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ తల్లిదండ్రులను,గ్రామ ప్రజలను కోరారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారంనాడు ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలో పర్యటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక, బోధన వసతులు పుష్కలంగా ఉన్నాయని, పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం ప్రభుత్వం కల్పించిందని వివరించారు. 2026-27 కు ప్రవేశాలు పెరిగేలా చూడాలని తల్లిదండ్రులను కోరారు.

# ముంబై ఇండియన్స్ జట్టులో విభేదాలు.. స్టేడియంలోనే హార్దిక్ Vs బుమ్రా మధ్య గొడవ




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్–2026లో ఐదు సార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ కి ఈ సీజన్ లో ఏది కలిసిరావడం లేదు. గురువారం నాడు వాంఖడే స్టేడియంలో పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో 7 వికెట్ల తేడాతో ముంబై ఘెర పరాజయం పాలైంది. ముంబై ఇండియన్స్ కి ఇది వరుసగా నాలుగో ఓటమి కావడం గమనార్హం. ముంబై పాయింట్ల పట్టికలో 8వ రెండో స్థానంలో కొనసాగుతోంది. కాగా వరుస ఓటములతో ఇబ్బంది పడుతున్న ముంబై జట్టులో అంతర్గత విభేదాలు చోటు చేసుకున్నట్లు తెలుస్తుంది. పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్లో కెప్టెన్ హార్దిక్ పాండ్యా– స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా మధ్య జరిగిన మాటల యుద్ధం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. 196 పరుగుల భారీ లక్ష్య చేధనలో పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ దూకుడుగా ఆడుతూ క్రీజులో పాతుకుపోయాడు. అతడ్ని ఔట్ చేసేందుకు హార్దిక్ తీవ్రంగా ప్రయత్నించాడు. అయినప్పటికి ఫలితం మాత్రం లభించలేదు. దీంతో పాండ్యా తన సహనాన్ని కోల్పోయాడు. బుమ్రా బౌలింగ్ చేస్తున్నప్పుడు హార్దిక్ పదే పదే ఫీల్డర్లను మారుస్తూ విసిగించాడు. తన బౌలింగ్ కి తగ్గట్టుగా ఫీల్డింగ్ పెట్టుకునే ఛాన్స్ ఇవ్వకుండా, హార్దిక్ జోక్యం చేసుకోవడం బుమ్రాకు నచ్చలేదు.. హార్దిక్ పాండ్యా చేసిన ఓవరాక్షన్ అతడికి ఏమాత్రం నచ్చలేదు. దీంతో ఇద్దరి మధ్య చిన్నపాటి గొడవ జరిగింది.

బుమ్రా అసహనంతో నీవు నాకు చెప్పొద్దు అన్నట్లు చేసిన సైగలు చేసినప్పటికీ, ఏదేమైనప్పటికి చివరికి కెప్టెన్ హార్దిక్ పాండ్యా నిర్ణయానికే బుమ్రా తలవంచాల్సిన పరిస్థితి నెలకొంది. కాగా ఈ ఏడాది ఐపీఎల్ 2026లో బుమ్రా దారుణ ప్రదర్శన కనబరుస్తున్నాడు. ఈ భారత పేస్ గుర్రం ఇప్పటి వరకు 5 మ్యాచ్లు ఆడి ఒక్క వికెట్ కూడా తీయలేదు.

# టీ20 వరల్డ్ కప్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ కలకలం.. కెనడా కెప్టెన్‌పై ఐసీసీ విచారణ!






**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ ప్రపంచాన్ని మ్యాచ్ ఫిక్సింగ్ భూతం మరోసారి వణికిస్తోంది. తాజాగా జరిగిన టీ20 ప్రపంచకప్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందనే ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. కెనడా, న్యూజిలాండ్ మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంగా కెనడా జట్టు ఐసీసీ అవినీతి నిరోధక నిబంధనలను ఉల్లంఘించిందని, దీనిపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ విచారణ ప్రారంభించిందని ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫో తన కథనంలో వెల్లడించింది.కెనడాకు చెందిన 'ది ఫిఫ్త్ ఎస్టేట్' అనే ఇన్వెస్టిగేటివ్ ప్రోగ్రామ్.. 'కరప్షన్, క్రైమ్ అండ్ క్రికెట్' పేరుతో రూపొందించిన ఒక డాక్యుమెంటరీ ఈ సంచలన విషయాలను వెలుగులోకి తెచ్చింది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన ఈ టోర్నీలో చెన్నై వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ మ్యాచ్‌లో కెనడా జట్టు కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా బౌలింగ్ చేసిన ఒక ఓవర్‌పై ప్రధానంగా ఆరోపణలు వెల్లువెత్తాయి.ఆ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కెనడా 173 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం బౌలింగ్‌కు దిగిన కెనడా పేసర్లు తొలి రెండు ఓవర్లలో 35 పరుగులు ఇచ్చారు. మూడో ఓవర్ వేసిన స్పిన్నర్ సాద్ బిన్ జాఫర్ వికెట్ తీసి ఒక్క పరుగు కూడా ఇవ్వకుండా మెయిడెన్ ఓవర్ పూర్తి చేశాడు. ఇలాంటి కీలక సమయంలో ఐదో ఓవర్ వేయడానికి కెప్టెన్ దిల్‌ప్రీత్ బజ్వా స్వయంగా బంతిని అందుకున్నాడు. ఆ ఓవర్లో ఒక నో–బాల్, రెండు వైడ్లతో సహా ఏకంగా 15 పరుగులు సమర్పించుకున్నాడు. ఉద్దేశపూర్వకంగానే ఆ ఓవర్లో భారీగా పరుగులు ఇచ్చారనేది ప్రధాన ఆరోపణ.కేవలం ఈ ఒక్క ఆరోపణే కాకుండా కెనడా క్రికెట్ బోర్డుపై ఐసీసీ అవినీతి నిరోధక విభాగం (ఏసీయూ) మరికొన్ని విచారణలు కూడా జరుపుతోంది. జాతీయ జట్టులో కొందరు ఆటగాళ్లను ఎంపిక చేయాలని కోచ్ ఖుర్రం చౌహాన్, బోర్డు సభ్యులు ఒత్తిడి చేసినట్లుగా ఉన్న ఒక ఫోన్ కాల్ ఆడియో గతంలో లీక్ అయింది. దీనిపైనా ఏసీయూ దర్యాప్తు చేస్తోంది.ఈ ఆరోపణలపై ఐసీసీ ఇంటిగ్రిటీ యూనిట్ జనరల్ మేనేజర్ ఆండ్రూ ఎఫ్‌గ్రేవ్ స్పందించారు. ఈ డాక్యుమెంటరీ విషయం తమ దృష్టికి వచ్చిందని, అయితే విచారణ దశలో ఉన్న అంశాలపై తాము ఎలాంటి వ్యాఖ్యలు చేయలేమని ఆయన స్పష్టం చేశారు. ఐసీసీ నిబంధనల ప్రకారం దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. ఈ ఆరోపణలతో కెనడా క్రికెట్ బోర్డుతో పాటు టీ20 ప్రపంచకప్ పారదర్శకతపై నీలినీడలు కమ్ముకున్నాయి.

# శ్రేయస్ క్యాచ్‌కు సచిన్ ఫిదా.. అద్భుతమంటూ కితాబు



**హైదరాబాద్ పెన్ పవర్:** గత రాత్రి ముంబై ఇండియన్స్ తో మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ పట్టిన ఓ అద్భుతమైన క్యాచ్‌పై క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ప్రశంసల వర్షం కురిపించాడు. ఆ క్యాచ్‌ను, తాను ప్రత్యక్షంగా చూసిన అత్యుత్తమ క్యాచ్‌లలో ఒకటిగా అభివర్ణించాడు. కేవలం అథ్లెటిజం మాత్రమే కాదని, దాని వెనుక అద్భుతమైన అవగాహన, సమయస్ఫూర్తి ఉన్నాయని సచిన్ ప్రత్యేకంగా విశ్లేషించాడు.శ్రేయస్ అయ్యర్ క్యాచ్ గురించి సచిన్ సోషల్ మీడియాలో స్పందిస్తూ... "బంతి వేగాన్ని, ఎత్తును అంచనా వేయడం, బౌండరీ లైన్ ఎక్కడుందో గమనించుకోవడం, దాన్ని తొక్కకుండా సరైన సమయంలో గాల్లోకి లేవడం.. ఇవన్నీ అద్భుతం. అంతటితో ఆగకుండా, గాల్లో ఉండగానే బంతిని పట్టుకుని, కిందపడేలోపు తన సహచర ఫీల్డర్‌కు అందించాడు. ఆ సమయంలో తన టీమ్‌మేట్ ఎక్కడున్నాడో కూడా కచ్చితంగా తెలిసి ఉండాలి. ఇదంతా క్షణాల్లో జరిగిపోయింది" అని వివరించారు.ఇలాంటి ఫీట్ చేయాలంటే నమ్మశక్యంకాని అవగాహన, టైమింగ్, ఫిట్‌నెస్, సంయమనం అవసరమని సచిన్ తెలిపారు. "శ్రేయస్ అయ్యర్ అన్నింటినీ కచ్చితంగా అంచనా వేశాడు. నేను ప్రత్యక్షంగా చూసిన అత్యుత్తమ క్యాచ్‌లలో ఇది కచ్చితంగా ఒకటి" అని సచిన్ కొనియాడారు.

# పెళ్లి ఆలస్యంతో సమాజాన్ని జయించినట్లేనా?



క్లాసిక్ ఆఫ్-వైట్ చీర లుక్‌లో ప్రగ్యా నాగ్రా స్టన్స్



నటి కృతికా కమ్రా వివాహ బంధం – వ్యక్తిగత నిర్ణయాల పై ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. సాధారణంగా సమాజంలో వయసు రాగానే పెళ్లి చేసుకోవాలనే ఒత్తిడి ఉంటుంది. కానీ తాను 37 ఏళ్ల వయసులో వివాహం చేసుకోవడాన్ని సరైన నిర్ణయంగా అభివర్ణించారు. జీవితంలో ఆలస్యంగా పెళ్లి చేసుకోవడం వల్ల ఎంచుకున్న భాగస్వామి పట్ల, నిర్ణయం పట్ల సంపూర్ణమైన స్పష్టత ఉంటుందన్నారు. ఆ సమయంలో ఏం చేస్తున్నామో? బాగా తెలుస్తుందని విశ్లేషించారు. తన స్నేహితులందరికీ పదేళ్ల క్రితమే వివాహాలు అయిపోయాయని గుర్తు చేసుకుంటూ వారంతా ఓ రకమైన సామాజిక ఒత్తిడి వల్లే ఆ నిర్ణయం తీసుకున్నారని కృతిక అభిప్రాయపడ్డారు. అయితే కృతిక తల్లిదండ్రులు పెళ్లి విషయంలో ఎన్నడూ తనని ఒత్తిడి చేయలేదని దీంతో కావాల్సినంత సమయం దొరికిందన్నారు. కెరీర్ , వ్యక్తిగత జీవితంపై పూర్తి అవగాహన వచ్చిన తర్వాతే తాను వైవాహిక బంధంలోకి అడుగుపెట్టానని ఇది తనకు ఎంతో మానసిక తృప్తిని ఇస్తుందన్నారు. గౌరవ్ కపూర్ – కృతికల వివాహం ఎంతో నిరాడంబరంగా కేవలం సన్నిహితుల మధ్య జరిగింది. భారీ హంగులు, డెస్టినేషన్ వెడ్డింగ్ వంటి ఆర్భాటాలకు తాము దూరంగా ఉన్నామన్నారు. –మాకు పెళ్లి వేడుక కంటే వివాహ బంధం అనేది చాలా పెద్ద విషయం అని స్పష్టం చేశారు. లోకానికి చూపించుకోవడానికి చేసే ఖర్చు కంటే ఇద్దరు వ్యక్తులు కలిసి జీవితాన్ని పంచుకోవాలనే ఉద్దేశం బలంగా ఉండాలని కృతిక అభిప్రాయపడ్డారు. అయితే పెళ్లి సమయంలో తన భర్త గౌరవ్ కపూర్ ఎంతో భావోద్వేగానికి లోనయ్యారని కృతిక గుర్తు చేసుకున్నారు. నిత్యం వందలాది మంది ముందు లైవ్ షోలు ఇచ్చే గౌరవ్, తమ వివాహ సమయంలో కన్నీళ్లు పెట్టుకోవడం తనను ఆశ్చర్యపరిచిందన్నారు. కృతికను వధువు రూపంలో చూడగానే గౌరవ్ కళ్లలో నీళ్లు తిరగడం, ఆ బంధం పట్ల ఆయనకున్న గౌరవానికి నిదర్శనమని ఆనందం వ్యక్తం చేశారు.తన ప్రాణ స్నేహితుడిని భర్తగా పొందడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పెళ్లి అనేది వ్యక్తిగత నిర్ణయమని అది ఎప్పుడు చేసుకోవాలనేది సదరు వ్యక్తులే నిర్ణయించుకోవాలని కృతిక సూచించారు. వయసును బట్టి కాకుండా మానసిక సిద్ధతను బట్టి అడుగు వేయాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం తన కెరీర్‌లో వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూనే మరోవైపు వైవాహిక జీవితాన్ని ఎంతో సంతోషంగా గడుపుతున్నానన్నారు.

పెళ్లి ఆలస్యంగా చేసుకోవడం అంటే సమాజాన్ని ఓడించినట్లు కాదు. సమాజపు అసంబద్ధమైన ఒత్తిడికి తలొగ్గకుండా ఉండటమే. జీవితానికి మనం యజమానులమని, మన నిర్ణయాలు మనం తీసుకోగలమని నిరూపించడమే అసలైన విజయం. ఇది ప్రతి ఒక్కరి వ్యక్తిగత ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంటుంది. వయసుతో సంబంధం లేకుండా ఇద్దరు వ్యక్తులు ఒకరినొకరు గౌరవించుకుంటూ కలిసి ఉండాలని నిర్ణయించుకున్నప్పుడే ఆ వివాహం విజయవంతం అవుతుంది.



జాక్వెలిన్ ఫెర్నాండెజ్ లేస్ మరియు పెర్ల్స్‌లో సొగసుగా, అభిమానులను విస్మయానికి గురి చేసింది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com